



## కన్నుల పండువగా రామయ్య కళ్యాణం

16లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 27, మే 2023 16 పేజీలు



# వైద్య సిబ్బందిపై పీఓ.. కన్నెర్ర

-ప్రభుత్వ ఆసుపత్రి ముందు ప్రైవేటు మందుల షాపులు ఎలా నిర్వహిస్తారని ఆగ్రహం
-బ్లడ్ బ్యాంకులో రోగులకు అవసరమైన రక్త నిల్వలు అందుబాటులో ఉంచాలి
-రోగులకు కార్పొరేట్ వైద్యం ఇక్కడే అందేలా పనిచేయాలి
-వ్యాధులన్నీ నయం అయ్యేలా సంబంధిత వైద్యులు శ్రద్ధ తీసుకోవాలి
-గర్భిణులకు, పుట్టిన బిడ్డలకు కేసీఆర్,న్యూట్రిషన్ కిట్లు అందించాలి
-దీర్ఘకాలిక రోగాలకు పూర్తి స్థాయి సేవలు అందించాలి
-ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం ప్రభాతవార్త: భద్రాద్రికొత్తగూడెం జిల్లా లోని అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకున్న భద్రాచలం ఏరియా ఆసుపత్రికి నిత్యం వందలాది మంది రోగులు భద్రాచలం పరిసర ప్రాంతాలతో పాటు సరిహద్దు ప్రాంతాలలో ఉన్న వివిధ రాష్ట్రాలకు చెందిన రోగులు వైద్యం కోసం వస్తుంటారు. అటువంటి ఆసుపత్రిపై ఇటీవల అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిపై స్పందించిన స్థానిక సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి 2లో..




# సర్పంచ్‌లు.. హర్షం

గ్రామపంచాయతీలకు వివిధ పనులకు సంబంధించి రూ. 1190 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు అధికారులతో జరిగిన భేటీలో మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు నిధుల విడుదల విషయమై చర్చించారు. పెండింగ్ పనుల నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో సర్పంచ్‌లు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమం దృష్ట్యా తీసుకున్న నిర్ణయం తమలో ఉత్సాహాన్ని నింపిందని పలువురు సర్పంచ్‌లు అభిప్రాయపడుతున్నారు. తమకు కూడా ఆర్థిక భారం తగ్గుతుందంటున్నారు. రాష్ట్రంలో 12769 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్‌లో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగనున్నాయని ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తే పెండింగ్ బిల్లుల పరిస్థితి ఏమిటని సర్పంచ్‌లు ఆలోచనలో పడ్డారు.

ఖమ్మం, ప్రభాతవార్త

బిల్లులు రాక అవస్థలు పడ్డ సర్పంచ్‌లు

పెండింగ్ నిధుల విడుదలకు ప్రభుత్వం నిర్ణయం

2 లో..





## సత్తుపల్లిలో బీఆర్ఎస్ పార్టీకి.. బిగ్ షాక్

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న డాక్టర్ మట్టా దంపతులు

రసవత్తరంగా రాజకీయం



2లో..

సత్తుపల్లి, మే 26, ప్రభాతవార్త: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రాజకీయం ఒకెత్తయితే, సత్తుపల్లి నియోజకవర్గంలోని రాజకీయం మరొక ఎత్తులా నెలకొంది. గతంలో ఇక్కడ గెలుపొందిన వారు కేంద్ర మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి తదితర పధవులు పొంది ఈ నియోజకవర్గానికి ఎంతో రాజకీయ పేరు ప్రఖ్యాతలను గడించి పెట్టారు. అలాంటి సత్తుపల్లి నియోజకవర్గంలో త్వరలో జరగనున్న ఎన్నికలు రసవత్తరం కానున్నాయని, రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నేత డాక్టర్ మట్టా దయానంద్,ఆయన సతీమణి






## ఆరునెల్లకే అంతా ఖతం

హెల్త్‌సెంటర్ భవన నిర్మాణ భాగోతం

నాసిరకం పనులతో పాడుబడుతున్న సబ్‌సెంటర్

ఎంఎల్ఎ ఇలాకాలో ఇదీ దుస్థితి

8లో..





8లో..

## అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

-మణుగూరు మున్సిపాలిటీలో పర్యటించిన ప్రభుత్వ విప్ రేగా

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని భద్రపర్చేందుకు జిల్లాలో ప్రత్యేక గోదాములు సిద్ధం



16లో..

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్

# వైద్యసిబ్బందిపై పీవో కన్నెర్ర..!

(మొదటి పేజీ తరువాయి..)

గౌతమ్ పోట్రు శుక్రవారం ఏరియా ఆసుపత్రికి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆసుపత్రి పరిసర ప్రాంతాలను, వివిధ వైద్యసేవలను అందించే వార్డులను, ల్యాబ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా ఏరియా ఆసుపత్రిలో రోగులకు అందించే భోజనశాలను సందర్శించి తక్షణమే మెరుగైన వసతులతో రోగులకు భోజన సదుపాయం కల్పించాలని భోజనశాలను విస్తరించడానికి అవసరమైన నిధులను గిరిజన సంక్షేమ శాఖ నుండి కేటాయిస్తున్నట్లు వెంటనే పనులు చేపట్టాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఏరియా ఆసుపత్రిలో రోగులకు అవసరమైన, నాణ్యమైన మందులను ప్రభుత్వం సరఫరా చేస్తుండగా రోగులపై ఆర్థిక భారం మోపుతూ మందుల కొరకు ప్రైవేటు మెడికల్ షాపులకు పంపించడంపైన, ఏరియా ఆసుపత్రి సమీపంలో ప్రైవేటు మెడికల్ షాపులకు అనుమతులు ఇవ్వడం పైన వైద్యసిబ్బంది, డీఎం అండ్ హెచ్‌వో తదితర అధికారులపై పీవో తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎంతటి భయంకరమైన వ్యాధి అయిన ఇక్కడనే నయం అయ్యేలా సంబంధిత డాక్టర్లు ప్రత్యేక శ్రద్ద తీసుకొని వైద్యం చేయాలని, రోగులు ఎవరిని ప్రభుత్వ ఆసుపత్రిలో తప్ప ప్రైవేట్ ఆసుపత్రులకు పంపకూడదని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అన్నారు. అలాగే కేసీఆర్ కిట్లు, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లు అందుబాటులో ఉన్నాయా లేదా అని అందరికీ అందుతున్నాయా లేదా అని ఆసుపత్రి సూపర్డెంట్ రామకృష్ణని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు అందరికి కేసీఆర్ కిట్టు, పుట్టిన బిడ్డకు న్యూట్రిషన్ అందేలా చూడాలని బిడ్డ పుట్టిన వెంటనే బరువు



బట్టి ప్రత్యేక వైద్య పరీక్షలు చేయాలని అన్నారు. ఆస్పత్రిలో తగినన్ని మందులు అందుబాటులో ఉండాలని, మందల కొరత అనేది ఉండకూడదని, ప్రభుత్వం రోగుల కోసం ఖరీదైన మందులు సరఫరా చేస్తున్నందున ఆసుపత్రి మందు మెడికల్ షాపులు నందు ఉన్నాయని మన వద్ద అవసరం అయిన మందులు ఉన్నప్పుడు బయట కొనాల్సి న అవసరం ఏంటని డిఎం హెచ్ఓ ఆసుపత్రి పర్యవేక్షకుడు మెడికల్ షాపులపై పర్యవేక్షణ చేసి ఆసుపత్రిలో రోగులకు సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవాలని, రోగులు మాత్రం బయట మెడికల్ షాపులలో మందులు కొనకుండా చూడాలని అన్నారు. ఎన్ఆర్‌సి రక్తదానం కేంద్రం, ఆపరేషన్ థియేటర్, రక్త పరీక్షలు ల్యాబ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. అత్యవసర సమయంలో ఎవరికైన రక్తం అవసరం ఉంటే తప్పనిసరిగా రక్తనిధి కేంద్రంలో రక్తం అందుబాటులో ఉండాలని, రక్త పరీక్షలు కానీ, మందులకుగాని రోగులకు బయటకు పంపితే సంబంధిత సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సూపర్డెంట్, వైద్యులను హెచ్చరించారు. తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ యొక్క సేవలను రోజు వినియోగించుకునే విధంగా ప్రణాళికలు తయారు చేయాలని డిఎంహెచ్ఓకి ఆదేశించారు. నూతనంగా నిర్మించిన కిచెన్ షెడ్ సందర్శించి రోగులకు సమయానికి భోజన వసతి కల్పించడానికి అన్ని రకాల హంగులతో నిర్మాణం పూర్తి చేయాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్‌కు





ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి శిరీష, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, సహాయక జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కే.రాజకుమార్, డాక్టర్ చైతన్య, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎంసిహెచ్ సూపరేడ్డెంట్ రామకృష్ణ, ప్రోగ్రాం మేనేజర్ రాముడు, ఆర్ఎంఓ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ సంతోష్ నర్సింగ్, రామలక్ష్మి, పుష్ప మాలతి, భవాని వైద్య విధాన పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల హర్షం

(మొదటి పేజీ తరువాయి..)

భారత రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు కల్పించారు. గ్రామానికి ప్రథమ పౌరుడు సర్పంచ్. రిజర్వేషన్స్ పుణ్యమా అవకాశం వచ్చిందని ఎన్నికల్లో పోటీ చేశారు. సర్పంచ్‌గా గెలిచి ప్రజాసేవ చేయాలని అనుకున్నారు. దేశాభివృద్ధికి పల్లె సీమలే పట్టుగొమ్మలు. పల్లె సీమలను అభివృద్ధి బాటలో నిలిపి అందరి ఆదరాభిమానాలను ప్రశంసలను పొందాలనుకున్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవ చేసే అధికారం అందరికీ రాదు. ఈ నేపథ్యంలో ప్రజా సేవ చేయడంలో ఉన్న ఆనందం అంతా ఇంతా కాదు. ప్రజలు ఎన్నో ఆశలతో నమ్మకం, విశ్వాసంతో ఓట్లు వేసి గెలిపిస్తే వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదనే ఉద్దేశ్యంతో నిధులు వచ్చినా రాకపోయినా గ్రామాల్లో పనులు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రవేశపెట్టినా నిర్ణయించిన గడువులోగా పూర్తి చేసేందుకు శత విధాలా ప్రయత్నిస్తున్నారు. అధికారుల నుండి మాట రాకుండా ప్రజల విశ్వాసం కోల్పోకుండా ముందుగా పెట్టుబడి పెట్టి అయినా పనులు చేపట్టారు గ్రామపంచాయతీ సర్పంచ్‌లు. 2019, ఫిబ్రవరిలో గ్రామపంచాయితీ ఎన్నికలు జరిగాయి. సర్పంచ్‌లుగా గెలుపొందిన తరువాత రెండు సంవత్సరాల పాటు గ్రామాల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపట్టారు. ఆ తరువాత బిల్లులు రాక నానా అవస్థలు పడ్డారు. ప్రభుత్వం కూడా గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు శ్రీకారం చుట్టి నిధులు విడుదల చేసింది. స్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, సెగ్రిగేషన్ షెడ్లు, పాఠశాలల భవనాలు, పల్లె ప్రకృతి వనాలు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులను పూరి ్తగావించేందుకు సర్పంచ్‌లు ఎంతగానో కృషి చేశారు. అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు చేపట్టిన పరిస్థితులు కూడా ఉన్నాయి. గత సంవత్సరన్నర కాలంగా బిల్లులు రాక నానా అవస్థలు పడుతున్నారు. ఆగ్రహం కట్టలు తెంచుకుంది. సర్పంచ్ పదవులకు రాజీనామాలు చేసేందుకు సైతం కొందరు సర్పంచ్‌లు సిద్దమయ్యారు. కొందరు సర్పంచ్‌లు పరిస్థితులు అనుకూలించక మనస్తాపానికి గురై రాష్ట్రంలో అక్కడక్కడా సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు లేకపోలేదు. తెచ్చిన అప్పులకు వడీ ్డలు పెరగడం, చేసిన పనులకు బిల్లులు రాకపోవడం, ట్రెజరీల్లో ఫ్రీజింగ్‌లు పెట్టడం తదితర సమస్యలు సర్పంచ్‌లను వెంటాడాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయకపోతే అధికారులు నోటీసులు ఇవ్వడం, పనులు పూర్తి చేస్తే బిల్లులు రాకపోవడం లాంటి పరిస్థితులు సర్పంచ్‌లను కుంగదీశాయి. బిల్లులు చెల్లించాలని ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించి చివరకు నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. బిల్లులు వచ్చినప్పుడే చూద్దాములే అని రెండు చేతులు దగ్గర పెట్టుకుని కూర్చున్నారు. గ్రామాల్లో వీధిలైట్లు కూడా వేయలేని పరిస్థితి. జనాభాకనుగుణంగా మల్టీపర్పస్ వర్కర్లు లేక గ్రామాల్లో పారిశుద్య ఇతర పనులు నత్తనడకన సాగడం తదితర ఇబ్బందులు సర్పంచ్‌లను అయోమయానికి గురి చేశాయి. ఈ నేపథ్యంలో గ్రామపంచాయితీలకు వివిధ పనులకు సంబంధించి రూ. 1190 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు అధికారులతో జరిగిన భేటీలో మంత్రులు హరీష్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావులు నిధుల విడుదల విషయమై చర్చించారు. పెండింగ్ పనుల నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో సర్పంచ్‌లు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామాల అభివృద్ధి, సంక్షేమం దృష్ట్యా తీసుకున్న నిర్ణయం తమలో ఉత్సాహాన్ని నింపిందని పలువురు సర్పంచ్‌లు అభిప్రాయపడుతున్నారు. తమకు కూడా ఆర్థిక భారం తగ్గుతుందంటున్నారు. రాష్ట్రంలో 12769 గ్రామపంచాయితీలు ఉన్నాయి. ఈ ఏడాది నవంబర్, డిసెంబర్‌లో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగనున్నాయని ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తే పెండింగ్ బిల్లుల పరిస్థితి ఏమిటని సర్పంచ్‌లు ఆలోచనలో పడ్డారు. ఈ క్రమంలో పెండింగ్ పనులకు సంబంధించి ప్రభుత్వం రూ.1190 కోట్లు విడుదల చేస్తున్నామని ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు. లాభాలు రాకపోయినా చేసిన పనులకు బిల్లులు వస్తే చాలు అనే అభిప్రాయంతో సర్పంచ్‌లు ఉన్నారు. ప్రస్తుతం ఉన్న సమస్య నుండి బయట పడితే అంతే చాలంటున్నారు. కొత్త పనుల గురించి తరువాత ఆలోచిద్దామనుకుంటున్నారు. పెండింగ్ నిధులు విడుదల చేసినప్పటికీ తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపుకు సరిపోతాయంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ నిర్ణయం సర్పంచ్‌లను పెద్ద అఘాథం నుండి బయట పడవేసినంత పని అయిందని చెప్పక తప్పదు. వెంటనే బిల్లులను ట్రెజరరీల ద్వారా పాస్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పలువురు సర్పంచ్‌లు కోరుతున్నారు.

# సత్తుపల్లిలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

(మొదటి పేజీ తరువాయి..)


డాక్టర్ రాగమయిలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో హైదరాబాదులోని గాంధీ భవన్‌లో శుక్రవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. డా. దయానంద్‌తో పాటు జిల్లా బీసీ సంఘం అ ధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, నియోజకవర్గంలో ఆయన అనుచరులు, రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి మాణికరావు టాక్రె, ఖమ్మం జిల్లా మాజీ ఎంపి రేణుకా చౌదరి ఆధ్వర్యంలో హైదరాబాదు గాంధీ భవన్‌లో పీసీసీ నేత రేవంత్‌రెడ్డి వీరిందరికీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీకిలోకి సాధరంగా ఆహ్వానించారు. గత కొంత కాలంగా డాక్టర్ మట్టా దయానంద్ శబ్దతగా ఉంటి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరడంతో నియోజకవర్గంలోని ఆయన అనుచరులకు ఈ శబ్దత వీడినట్లయింది. సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా డా. దయానంద్ టీఆర్ఎస్ పార్టీలో గత ఎ నిమిదేళ్ల నుంచి చురుకైన నాయకుడిగా ప్రజల మధ్య కొనసాగుతూ వస్తున్నారు. 2014 సంవత్సరంలో వైఎస్ఆర్ పార్టీ నుంచి డాక్టర్ దయానంద్ పోటీ చేసి సండ్ర వెంకటవీరయ్య పై స్వల్ప తేడాతో ఓటమి పాలైయ్యారు. ఆనాటి నుంచి మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడిగా నియోజకవర్గంలో ప్రజల మధ్య ఉంటూ పార్టీలో చురుకుగా కొనసాగుతున్నారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపి పొంగులేటిని పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది. ఆత్మీయ సమ్మేళనాల పేరుతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో పలు నియోజకవర్గాలలో స మావేశాలు ఏర్పాటు చేసికేసీఆర్ ప్రభుత్వాన్ని తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ ఖమ్మం జిల్లాల్లో ఉన్న 10 సీట్లలో ఒక్కరిని కూడా అసెంబ్లీ గేట్ తొక్కనీయనని శ్రీనివాసరెడ్డి శబదం చేయడం జరిగింది. పొంగులేటి ఏ పార్టీ అనేది నేటికీ డిక్లెర్ చేయకపోవడంతో గత కొద్ది రోజులుగా డాక్టర్ మట్టా పొంగులేటికి దూరంగా ఉంటూ నేడు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

## సత్తుపల్లి రాజకీయం రసవత్తరం

2014 ఎన్నికలలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలై 2018లో టీఆర్ఎస్ పార్టీ టికెట్ కోసం ప్రయత్నం చేసి రాకపోవడంతో అదే పార్టీలో కొనసాగుతూ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో గట్టి పేరు తెచ్చుకున్న డాక్టర్ దయానంద్ దంపతులు ఖమ్మం మాజీ ఎంపి రేణుకా చౌదరి ఆధ్వర్యంలో ఆయనతో పాటు నియోజకవర్గంలో ఆయన అనుచరులు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం తీసుకోవడంలో నియోజకవ్గంలో ఆ పార్టీకి గట్టి దెబ్బ తగినట్లుగా రాజకీయ పరిశీలకలు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో డాక్టర్ దయానంద్ చేరడంతో సత్తుపల్లి నియోజకవర్గంలో ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికలలో రాజకీయంగా రసవత్తరం కానుందని పలువురు పేర్కొంటున్నారు. ఇటీవల సీఎం కేసీఆర్ సిట్టింగ్‌లకే ఈసారి టికెట్లు ఇస్తామని ప్రకటించడంతో ఆ పార్టీని డాక్టర్ దయానంద్ వీడక తప్పలేదు. సత్తుపల్లిలో ఎమ్మెల్యేగా సండ్ర వెంకట వీరయ్య 2009, 2014, 2018లో మూడు సార్లు గెలిచి హ్యాట్రిక్ సాధించారు. నాల్గవ సారి పోటికి సిద్దంగా ఉన్న ఎమ్మెల్యే సండ్రకు అధిష్టానం క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ తరుపున ఒక్క సీటుకు ఆశావాహులు నలుగురు రంగంలో ఉన్నారు. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, పోటూరి మానవతారాయ్‌లు కాగా, కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన డాక్టర్ మట్టా దయానంద్ మూడవ వ్యక్తిగా తెరపైకి రావడం జరిగింది. ఇదిలా ఉ ండగా మాజి ఎంపి పొంగులేటి శ్రీనివారెడ్డి అనుచరుడిగా పంచాయతీ రాజ్ శాఖలో కొత్తగూడెం జిల్లాలో ఇఇగా పనిచేస్తున్న కొండూరు సుధాకర్ ఉద్యోగానికి రాజీనామా చేసి సత్తుపల్లి బరిలో నిలవాలని ఆశిస్తున్నారు. ఇప్పటి వరకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏ పార్టీలో చేరేది డిక్లెర్ చేయకపోవడంతో మునుముందు శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్‌లో చేరితే ఉద్యోగానికి రాజీనామా చేసిన సుధాకర్ కూడా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే ఆశావాహులలో ఒక్కరు కానున్నారు. ఏదిఏమైనప్పటికి రానున్న ఎన్నికలలో సత్తుపల్లి రాజకీయాలు రసవత్తరం కానున్నాయని రాజకీయ పరశీలకులు భావిస్తున్నారు.

# కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయ మే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతా ళాలు, మంగళ వాయి ద్యాలు, వేదమంత్రాల నడు మ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## పండితాపురంలో తృటిలో తప్పిన ప్రమాదం

*కామేపల్లి, మే 26, ప్రభాతవార్త :*



కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సోమవారం బారీ అగ్ని ప్రమాదం తప్పిపోయింది. అందుకు సంబంధించిన వివరాలు... రైతులు, గ్రామస్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. ఎస్సీ కాలనీ ఓ రైతు మొక్కజొన్న బెరడులకు చేస్తో నిప్పంటించగా మంటలు భారీగా వ్యాప్తి చెందాయి. దీంతో సమీపంలోని రైతులు, కాలనీవాసులు గడ్డివాములను అంటుకొని ఇండ్లకు మంటలు అంటుకుంటాయని భావించి భయాందోలన చెందారు. ఈ విషయాన్ని ఫోన్ ద్వారా గ్రామస్తులు అగ్నిమాపక సిబ్బందికి తెలియజేయగా వారు హుటాహుటిన ఇక్కడికి చేరుకొని మంటలను ఆర్పీ వేశారు. దీంతో పెద్ద అగ్ని ప్రమాదం తప్పిపోయింది. గ్రామస్తులు, రైతులు భయాందోళన వీడి ఊపిరి పీల్చుకున్నారు.

**తిరుమలలో అఖండ హరే రామ నామ సంకీర్తన నిర్వహించిన కామేపల్లి భక్త బృందం**



*కామేపల్లి, మే 26 ప్రభాతవార్త :*

తిరుమలలో కామేపల్లి కి చెందిన నాగుబండి హన్మంతరావు, ఖమ్మంకు చెందిన హరికృష్ణ మరో 18మంది సభ్యుల ఆధ్వర్యంలో అఖండ హరే నామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు.సాంప్రదాయబద్దంగా భక్తి శ్రద్దలతో నిర్వహించిన ఈ భజన కార్యక్రమంలో కామేపల్లికి చెందిన గాదె సత్యనారాయణ, రవి, కేసగాని సాయి, నాగమణి, పద్మ, అన్నపూర్ణ, మమత, నర్సింహా, రేవంత్, భారత్ సాయి, గుణసాయి, రమాకాంత్, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురై వ్యక్తి మృతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని బండారుగూడెం కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పాతబండారిగూడెం గ్రామానికి చెందిన కుంజా శ్రీరాములు (53) వడదెబ్బ తగిలి శుక్రవారం మృతిచెందాడు. మృతుడు శ్రీరాములు ప్రతి రోజు తన పశువులను కపలా కాసుకుంటూ శుక్రవారం కూడా సమీపంలోని మిర్చి తోట వద్ద పశువులు కాస్తుండగా వడ దెబ్బ తగిలింది. దీంతో అతను స్పృహ తప్పి పడిపోగా చుట్టుపక్క ప్రజలు కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. కుటుంబసభ్యులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శ్రీరాములు మృతిచెందాడు. మృతదేహాన్ని స్థానిక సర్పంచ్ కాటిబోయిన వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ పీ.లక్ష్మణ్, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు నోముల రామిరెడ్డి, తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు.

## కిడ్నీ బాధితుడికి ఆర్థిక సహాయం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



ఐటీసీ అనుబంధ సంస్థ అయినా రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో సారపాక గ్రామానికి చెందిన వెంకట కృష్ణ అనే కిడ్నీ సంబంధిత బాధితునికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వెంకట కృష్ణ గత కొంతకాలంగా మూత్ర పిండాల సంబంధిత వ్యాధితో తరుచూ డయాలసిస్ చేయించుకుంటు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. ఇది తెలుసుకున్న రోటరీ అధ్యక్షులు టి.సూర్యభాస్కరరావు, రోటరీ కార్యదర్శి డాక్టర్ విజయ్‌కుమార్ రోటరీ తరపున రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు టిఎస్ భాస్కర్‌రావు మాట్లాడుతూ.. వెంకట కృష్ణ త్వరగా కోలుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తూ, దాలు ముందుకు వచ్చి వెంకటకృష్ణకు సహాయం చేయవలసిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్‌కిరణ్, వేంగల్ రావు, విష్ణుదత్, ఎన్.సత్యనారాయణ, సాయిరాం, ఖాదర్ వలి, చాంద్ బాషా, చంద్రశేఖర్ యాగి, వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

*తల్లాడ, మే 26, ప్రభాతవార్త*



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఓ వ్యక్తి మృతిచెందారు. అన్నారుగూడెంకు చెందిన సుంకర నరసింహారావు (58) ఇంట్లో ఉండగానే గాలికి రేకుల పైకి లేచి విద్యుత్ వైర్లను తాకటంతో విద్యుత్ ప్రవహించి నరసింహారావు తుది శ్వాస విడిచారు. ఇటీవల కుమారుడు మృతిచెందగా అల్లుడు కూడా అనారోగ్యానికి గురై మృతిచెందడం, విద్యుత్ షాక్‌తో నరసింహారావు మృతిచెందడటంతో గ్రామంలో విషాదం నెలకొంది. నరసింహారావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సొసైటి డైరెక్టర్ గోవింద శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేశారు.

## మండలంలో పర్యటించిన ఎంపీలు, జడ్పీ ఛైర్మన్



*ముదిగొండ, మే 26, ప్రభాతవార్త :*

మండలంలో శుక్రవారం బీఆర్ఎస్ లోక్‌సభాపక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా ముందుగా మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ. 10లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ పనులకు, ఎంపీ నామా నిధులు రూ. 5లక్షలతో నిర్మించనున్న ఎన్ఎస్‌పి కాల్వ మీద కల్వర్టు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. అక్కడ నుండి సువర్ణపురం గ్రామానికి చెరుకొని గ్రామంలో బీఆర్ఎస్ పాతర్ల నాయకులు అమరబోయిన వీరబాబు నివాసంలో ఏర్పాటు చేసిన పార్టీ యూత్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం అదే గ్రామంలో పార్టీ నాయకులు తోట ధర్మ నివాసానికి వెళ్ళి వారి కుమారుడిని పరామర్శించారు. అనంతరం అక్కడ నుండి వనం వారి కృష్ణాపురం గ్రామానికి చెరుకొని గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న నీరుకొండ సతీష్‌ను, వట్టె వీరయ్యలను వారి ఇళ్ళకు వెళ్ళి పరామర్శించారు. అలానే నాగేశ్వరరావు మనవరాలి బరాశాల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అలానే గ్రామంలో ఇటీవల మరణించిన వేము కోటయ్య ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడ నుండి గంధసిరి గ్రామానికి చేరుకున్న వారికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా వెళ్ళి గురూజీ వస్తం సహదేవ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రచ్చబండ (బెద) బుడ్గ జంగం ప్రస్థానంను ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన పార్టీ సభలో బలగం చిత్రంలో పాటపాడిన మొగలయ్య దంపతులతో పాట పాడించారు. అనంతరం ముగ్గురు అతిథులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు దొమ్మెర రామూర్తి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, పొట్ల వెంకటప్రసాద్, ఏఎంసీ డైరెక్టర్ మీరారెడ్డి, రాజుల కోటయ్య, పచ్చ సతారామయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెండి కడియం బహుకరణ

*నడిగూడెం, మే 26 ప్రభాతవార్త*

స్థానిక శ్రీ షిర్డిసాయిబాబా మందిరానికి దాతలు ముందుకు వచ్చి వెండి కడియాన్ని బహుకరించారు. మండలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన కొలిపాక రామకృష్ణ మహాలక్ష్మి దంపతులు శ్రీ షిర్డి సాయిబాబాకు వెండి కడియం విరాళంగా ఇచ్చినట్లు ట్రస్టు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య, ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. దాతను అభినందించారు.

## ఆసరా పెన్షన్ల పంపిణీ

*నడిగూడెం, మే 26 ప్రభాతవార్త*

మండలంలోని వల్లాపురం గ్రామంలో 12 మంది మహిళలకు శుక్రవారం సర్పంచ్ వల్లికూటి చంద్రయ్య ఆసరా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం భర్త పెన్షన్ పొందుతూ మరణిస్తే భార్యకు పెన్షన్ మంజూరు చేసేలా వెసులుబాటు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రమీల, నాయకులు ఈదయ్య, సయ్యద్ హుస్సేన్, నజీర్, పంచాయితీ కార్యదర్శి చిత్తలూరి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## శతాధిక వృద్ధురాలు మృతి

*టేకులపల్లి, ప్రభాతవార్త:*



మండలంలోని బేతంపూడి గ్రామ పంచాయతీ నర్సాయి గూడెం గ్రామానికి చెందిన శతాధిక వృద్ధురాలు కోరం బుచ్చమ్మ (102) అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య పార్థీవ దేహానికి పూల మాలతో నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ యదళ్లపల్లి బాబు, నాయకులు ఈది గణేష్, సతీష్, గ్రామపెద్దలు తదితరులు ఉన్నారు.

## నీటితట్టులో పడి చిన్నారి మృతి



*మధిర,మే26ప్రభాతవార్త*

మధిర మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామానికి చెందిన పగిడిపోగి కుమార్తె(3)శుక్రవారం ప్రమాదవశాత్తు నీటితొట్టిలో పడి శ్వాస ఆడక మృత్యువాతపడింది. అప్పటివరకు ఆడుకుంటున్న చిన్నారి విగతజీవిగా మారడంతో ఆతల్లితండ్రులు,కుటుంబసభ్యులు కన్నీరువ ున్నీరుగా విలపించిన తీరు స్థానికులకు కన్నీటిని తెప్పించింది. విషయాన్ని తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ మున్సిపల్‌వైస్‌ఛైర్‌పర్సన్ శీలంవిద్యాలతవెంకటరెడ్డి దంపతులు కుటుంబసభ్యులను ఓదార్చి, మనోధైర్యాన్ని చెప్పారు.

## కానిస్టేబుల్ పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి

*నేలకొండపల్లి, మే 26 ప్రభాతవార్త:*

చెన్నారం గ్రామంకు చెందిన ఎస్‌కే.హసన్ అనే కానిస్టేబుల్ పై శుక్రవారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడంతో తలకు తీవ్రంగా గాయాలైనట్లు తెల్సింది. గ్రామంకు చెందిన ఒక కిరాణం దుకాణం వద్ద కానిస్టేబుల్ హసన్ కూల్‌డ్రింక్ త్రాగుతుండగా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అకస్మీకంగా దాడి చేసినట్లు గ్రామస్తులు చెప్పారు. తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్ హసన్‌ను వైద్యం నిమిత్తం ఖమ్మం హస్పిటల్‌కు తరలించినట్లు వారు చెప్పారు.

## వడదెబ్బతో మహిళ మృతి

*కారేపల్లి, ప్రభాతవార్త, మే 26*

సింగరేణి మండలం అప్పాయిగూడెం పంచాయతీ తులస్యా తండాకు చెందిన వాంకుడోతు సునీత (35) శుక్రవారం వడదెబ్బకు గురై ఖమ్మంలో చికిత్స పొందుతూ మృతి చెందారు. గత 3 రోజులు గా ఉపాధి హామీ పనులకు వెళ్లి అస్వస్థకు గురౌవ్వటంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆమె మృతి చెందగా సమాచారం



తెలుసుకున్న మండల ఎపివో అజయ్‌కుమార్, టెక్నికల్ అ అసిస్టెంటు వసంత్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంటు సాయమ్మ వివరాలు తెలుసుకున్నారు కాగా బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్‌కు వివరాలను తెపటంతో మృతురాలి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపిటిసి వాంకుడోతు కమల, చందర్, సూక్యా, వినయ్, బుక్యా శంకర్, చందర్, లచ్చిరాం, కస్నానాయక్, సుకా ్య దేవ, లక్ష్మణ్, గురవమ్మ, భద్రు ,మోహన్, సాయి శివాజీ , లచ్చిరాం, రాము, వీరన్న, హేటా ్య, రాములు, చంద్యా తదితరులు పాల్గొన్నారు




# భద్రాచలం డిపోను సందర్శించిన రీజనల్ మేనేజర్ ప్రభులత

*భద్రాచలం, ప్రభాతవార్త :*

రీజినల్ మేనేజర్ టీఆర్ఆర్టీసీ ఖమ్మం ప్రభులత శుక్రవారం భద్రాచలం డిపోను సందర్శించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులను నగదు బహుమతితో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. భద్రాచలం డిపో ఆదాయ వనరులు ఎక్కువగా ఉన్న బంగారు గని అని, అలాగే రాష్ట్రంలో ఎక్కువ ఆదాయం వచ్చే డిపోలలో 13వ స్థానంలో ఉన్నదని, ఇక్కడి గ్యారేజ్ సిబ్బంది, ఉద్యోగులు కష్టపడితే మరింత లాభాలను అర్జించ వచ్చునని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ వి.రామారావు, అసిస్టెంట్ మేనేజర్ వి.గౌతమి, శ్రీనివాస్, ఎం.ఎఫ్. సాహితి, ఓపీఆర్ఎస్ వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.





## గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జ్ డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా డేవిడ్‌రాజ్

*భద్రాచలం ప్రభాతవార్త:*



గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా డేవిడ్‌రాజ్ బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు శుక్రవారం డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి నుండి బాధ్యతలు స్వీకరించి విధులలో చేరారు. ఆయన ప్రస్తుతం సహాయ ప్రాజెక్ట అధికారి జనరల్, ఇన్చార్జి ఆర్‌సీఓగా విధులు నిర్వహిస్తున్నారు. డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిగా బాధ్యతలు తీసుకున్న వెంటనే ఐటీడీఏ డిడి కార్యాలయం పిఎంఆర్సి అధికారులు, సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి భీము, ఎస్ఓ సురేష్‌బాబు, ఏసీఎంఓ రమణయ్య, ఏటీడీఓ నరసింహారావు, పర్యవేక్షకురాలు ప్రమీల నారాయణ, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**-దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణ కోసం ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి అన్నారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీ పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 120 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళలను ఉచితంగా పంపిణీ చేశారు. కంటి సమస్యలు ఉన్న ప్రజలు ఈ కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా కళ్ళజోళ్ల తీసుకోవాలని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు మెడికల్ ఆఫీసర్ డా.వినయ్, ఆప్తలమిస్ట్ జానకయ్య, ఏఎన్ఎంలు లీల, అనిత, ఆశావర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## 9వ రోజుకు చేరిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం

*సారపాక, ప్రభాతవార్త :*



రోహిణి కార్తె రెండవ రోజు నేపథ్యంలో ఎండలు తీవ్రత దృష్టిలో పెట్టుకుని 9వ రోజు సాకేతపురి (సారపాక) ప్రధాన కూడలి అయిన బస్టాండ్ సెంటర్‌కు వచ్చి పోయే ప్రయాణికులకు, బాటసారులకు సుమారు 400 లీటర్‌ల మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నిమ్మలగడ్డ సూర్యారావు జ్ఞాపకార్థం వారి అల్లుడు పరిమి శ్రీనివాసరావు సహకరించినట్లు నిర్వహకులు తెలియజేశారు సాకేతపురం వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వీ.సుబ్రహ్మణం, వై.కామేశ్వరరావు, కమల్‌సాహూ, సేవకులు తాళ్ళూరి నాగేశ్వరరావు, జాదవుల గోవర్ధన్, రాంప్రసాద్, శివ, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కణితి కృష్ణ

**-మండలంలో విస్తృతంగా పర్యటించిన కాంగ్రెస్ శ్రేణులు**



*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క, డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్యఆ దేశాలతో బూర్గంపహాడ్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, పీసీసీ మెంబర్ తాళ్ళూరి చక్రవర్తి, పినపాక నియోజకవర్గ నాయకులు కణితి కృష్ణ విస్తృతంగా పర్యయించారు. కొనుగోలు కేంద్రం వద్ద క్వింటా ధాన్యానికి 5,6 కేజీల కటింగ్ చేస్తున్నారని రైతాంగం తెలియజేసిందని, సాంపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు సక్రమంగా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పి రైతులు తమ బాధని తెలియజేశారని అన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, కేసీఆర్ వచ్చాక రైతులకు న్యాయం జరగలేదని తెలిపారు. ధాన్యం కొనుగోలు సక్రమంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని చెప్పి వెంటనే ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కె ఖాజామియా, కారం శ్రణ్, తేజావత్ హరీష్, రామకృష్ణ, పూర్ణాచారి, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## 37వ సారి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటిన వనమా నవీన్‌కుమార్

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*



వాజేడు మండలం వాజేడు గ్రామానికి చెందిన 8 సంవత్సరాల వయస్సు గల బాబు మోహన్ సికేల్ సెల్ అనీమియాతో బాధపడుతూ భద్రాచలం పట్టణంలోని వెన్నెల పిల్లల హాస్పిటల్‌లో కిత్స పొందుతుంది. వైద్యులు ఎమెర్జెన్సీగా రక్తం ఎక్కించాలని సూంచడంతో రక్తం కోసం ట్రస్ట్‌ను ఆశ్రయించగా వెంటనే స్పందించి ట్రస్ట్ ఆధ్వర్యంలో సభ్యులు వనమ నవీన్‌కుమార్ ద్వారా ఓ పాజిటివ్ బ్లడ్‌ను స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేయించి బాబును ఆదుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ.. ట్రస్ట్ ఆధ్వర్యంలో 37వ సారి రక్తదానం చేసిన వనమా నవీన్‌కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా రక్తదాతకు ట్రస్టు నిర్వాహకులు వైద్యులు కృతజ్ఞతుల తెలిపారు.

## భద్రాద్రి రామయ్యకు వెండి పాదుకలు బహూకరణ

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి తిరుపతికు చెందిన శ్రీలత 930 గ్రాముల వెండి పాదుకలను బహూకరించారు. శుక్రవారం శ్రీస్వామి వారి దర్శనార్ధం విచ్చేసిన ఈమె దర్శనానంతరం ఈ వెండి పాదుకలను దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవి, సహాయ కార్యనిర్వహణాధికారి ఏ.శ్రావణ్‌కుమార్‌లకు అందజేశారు. ఈ పాదుకల విలువ రూ.70వేలు అని తెలియజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థానంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## గురుదేవోభవ అవార్డు గ్రహీతకు రేగా సన్మానం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలంలో విద్యాభివృద్ధి కొరకు విశేషంగా కృషి చేస్తూ అనేక మంది విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్ది తనకు తాను ప్రత్యేక గుర్తింపును సాధించుకున్న న్యూసెంచరీ హై స్కూల్ కరస్పాండెంట్ ఆసిక్ లైక్ సేవలను గుర్తించిన అమరావతి నేషనల్ ఒలంపియాడ్ ఫౌండేషన్ 2003 సంవత్సరంలో గురుదేవోభవ అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విఫ్, స్థానిక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆశిక్‌లైక్‌ను సన్మానించి అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో విశేషంగా కృషి చేసిన హ్యాండ్ రైటింగ్ హుస్సేన్, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, బూర్గంపహాడ్ మండల ప్రజలు పాల్గొని ఆశిక్‌లైక్‌ని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.



# మధిరకు కరెంటుకష్టాలు తీరినట్లే

### -పెద్దగోపతి సబ్‌స్టేషన్‌నుండి విద్యుత్ సరఫరాకు మార్గంసుగమం-మధిరలో సబ్‌స్టేషన్‌ను ఛార్జింగ్‌చేసిన అధికారులు



**మధిర,మే26ప్రభాతవార్త**

మధిర సబ్‌డివిజన్ పరిధిలోని మధిర,బోనకల్,ఎర్రుపాలెం మండలాలకు విద్యుత్ సరఫరాలో జరుగుతున్న అంతరాయాలకు తెరపడేదిశగా అధికారులు చర్యలను పూర్తిచేసారు. ప్రస్తుతం మధిర సబ్‌డివిజన్‌కు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుండి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర పరిధిలోని చిల్లకల్లు సబ్‌స్టేషన్ ఫీడర్‌నుండి విద్యుత్ సరఫరా కొనసాగుతున్నది. నాటి నుండి ప్రస్తుతం వరకు ఎక్కడ ఏప్రాంతంలో సమస్య ఎదురైనా సబ్‌డివిజన్‌లో విద్యుత్‌సరఫరా నిలిచి అందకారం నెలకొనే పరిస్థితి. ఎప్పుడు సరఫరా పునరుద్దరణ జరుగుతుందో తెలియని స్థితిలో అధికార యంత్రాంగం చిల్లకల్లు ఫీడర్ ప్రాంతానికి వెళ్ళి ఆప్రాంత అధికారులు, యంత్రాంగం విచక్షణపనులపై ఆధారపడి ఈప్రాంతానికి సరఫరా పునరుద్దరించుకోవాల్సి వచ్చేంది. ఈపరిస్థితులను అధిగమించేందుకు గాను ఖమ్మంకు సమీపంలోని పెద్దగోపతి ప్రాంతంలో నిర్మించిన 220కెవి సబ్‌స్టేషన్ ద్వారా మధిరసబ్‌డివిజన్‌కు విద్యుత్‌ను సరఫరా చేసేందుకు గాను ఉన్న అవాంతరాలను అధిగమించి ట్రాన్స్‌కో అధికారులు, ఎన్‌పిడిసిఎల్ అధికారులు కొంతకాలంగా చేపట్టిన చర్యలు ఫలించాయి. దీంతో ప్రయోగాత్మకంగా శుక్రవారం పెద్దగోపతి సబ్‌స్టేషన్ నుండి మధిరలోని 132/11కెవి సబ్‌స్టేషన్‌కు విద్యుత్ సరఫరా చేసి సబ్‌స్టేషన్‌ను ఛార్జింగ్ చేసారు. ఎట్టకేలకు సుధీర్ఘకాలంగా ఈప్రాంతప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్‌సమస్యకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 9ఏళ్ళకు సాకారం కావడం గుర్తించాల్సిన అంశం. అధికారుల కృషి ఫలించడంతో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈసందర్భంగా ట్రాన్స్‌కో ఛీఫ్‌ఇంజనీర్ శ్రీరామ్‌కుమార్, ఎన్పీడిసిఎల్ ఖమ్మంసర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ సురేంద్ర ట్రాన్స్‌కో ఎస్ఇ బి.శ్రీనివాస్‌లు మాట్లాడుతూ, మధిర సబ్‌డివిజన్ ప్రాంతానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేసేందుకు అన్ని రకాల అవాంతరాలను అధిగమించి టవర్‌లైన్ల నిర్మాణం పూర్తిచేయడం ద్వారా పెద్దగోపతి 220కెవి సబ్‌స్టేషన్ నుండి మధిరలోని 132కెవి సబ్‌స్టేషన్‌కు అనుసంధానం పూర్తిచేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో వైరా డిఇ కృష్ణ, ట్రాన్స్‌కో డిఇలు కృష్ణారావు, రామకృష్ణ, అంజయ్య, ఎడిఇ గురువయ్య, మధిర ఎడిఇ అనురాధ, మధిర సబ్‌డివిజన్ పరిధిలోని ఎఇలు అనిల్‌కుమార్, నాగేశ్వరరావు, అనూష, శ్రీనివాసరావు, ఇతర విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.




## పాలిసెట్‌లో 'భరత్' విద్యార్థికి 64వర్యాంకు

**మధిర,మే26ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పాలిటెక్నిక్ ప్రవేశపరిక్ష పాలిసెట్‌లో మధిర పట్టణానికి చెందిన భరత్ ఈ-టెక్నోస్కూల్ విద్యార్థిని మల్లాలసాయితేజ 64వర్యాంకు సాధించింది. ఈవిద్యార్థిని పదోవతరగతి ఫలితాల్లో కూడా 9.8జిపిఎ మార్కులు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్,కరస్పాండెంట్‌లు డా.కృష్ణారెడ్డి,రమ్యారెడ్డి, గౌరవడైరెక్టర్‌లు శీలంవెంకటరెడ్డి,విద్యాలతలు తెలిపారు. ఈమేరకు శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినితో పాటు మెరిట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను వారు అభినందించారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ప్రతిభాపాఠవాలను వెలికి తీసి వారి ఉజ్వలభవిష్యత్‌కు తమ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు కృషిచేస్తున్నారని, ఇదే ప్రతిఏడాది కొనసాగుందన్నారు. ప్రిన్సిపాల్ జింకలకోటేశ్వరరావు,డీన్ కటికలరవీందర్‌రెడ్డి,ఉమ, స్రవంతి, నాగరాజు,త్రివేణి,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకాసురులపై ఎట్టకేలకు పోలీసుల ఉక్కుపాదం

### -రాయపట్నం రేవులో 10ట్రాక్టర్ల స్వాధీనం-'దళితబంధు' ట్రాక్టర్లతో ఇసుకరవాణ వ్యాపారం
### -'అధికార' అండదండలతో అభివృద్ధి పనులకు అక్రమ ఇసుక
### -నిద్దరోతున్న పర్యవేక్షణాధికార యంత్రాంగాలు మేల్కొనలని కోరుతున్న ప్రజలు



**మధిర,మే26ప్రభాతవార్త**

అక్రమ ఇసుకరవాణాను కొనసాగిస్తున్న అక్రమదారులపై పోలీసులు ఎట్టకేలకు నిఘాపెట్టి పది ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్న సంఘటన గురువారం అర్ధరాత్రి మధిర మండల పరిధిలోని రాయపట్నంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు ప్రత్యక్షసాక్షుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గడిచిన కొంతకాలంగా అధికారులు,పోలీసుల కళ్ళుగప్పి అర్ధరాత్రిళ్ళు ఇసుకను తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్న పలువురు ఇటీవలి ప్రభుత్వం దళితులకు దళితబంధు పథకం కింద మంజూరు చేసిన ట్రాక్టర్లను అద్దె ప్రాతిపదికన తీసుకుని విచ్చలవిడిగా మాఫియాను తలదన్నేవిధంగా ఇసుకను తరలిస్తుండడం కొనసాగుతోంది. ఈవ్యవహారంపై గ్రామసర్పంచ్‌తో పాటు పలువురు నాయకులు కొద్దిరోజుల క్రితం రెవెన్యూ,పోలీసు అధికారులకు రాతపూర్వక ఫిర్యాదును అందించడంతో, పంచాయితీ సహకారంతో రెవెన్యూ,పోలీస్‌శాఖలు రీచ్‌కువెళ్ళే మార్గాన్ని మూసేలా జెసిబితో కందకాన్ని తవ్వారు. కొద్దిరోజుల పాటు స్థబ్దతను కొనసాగించిన మాఫియాసభ్యులు రెండుమూడు రోజుల నుండి ప్రత్యామ్నాయమార్గంలోనుండి ఇసుకను తరలిస్తుండడం చేస్తున్నారు. ఈవిషయమై సమాచారాన్ని తెలుసుకున్న మధిర పట్టణ అదనపు ఎస్ఐ జి.స్వప్న గురువారం రాత్రి మాటువేసి ఏటిలో ఇసుకను తరలిస్తున్న 10ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. మరో 20కి పైగా ట్రాక్టర్లు పోలీసులు వచ్చారన్న సమాచారంతో తప్పించుకుని పోయినట్లు తెలిసింది. అదుపులోకి తీసుకున్న ట్రాక్టర్లకు సంబందించిన డ్రైవర్లు, యజమానులపై కేసులు నమోదుచేసినట్లు ఎస్ఐ స్వప్న తెలిపారు.

'అధికార' అండదండలతో అభివృద్ధి పనులకు : మధిర నియోజకవర్గ కేంద్రం గా ఉన్న మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న కోట్లాదిరూపాయల ప్రబ ?త్వ అభివృద్ధి పనులకు నాణ్యతాప్రమాణాలకు తిలోదకాలిస్తూ సాంద్రతలేని ఇసుకను అక్రమంగా తరలించి పనులు చేస్తున్నారన్న ఆరోపనలు అనేకం. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అధికారపార్టీకి చెందిన నాయకులు అధికారయంత్రాంగాన్ని ఆదుపులో పెట్టుకుని ప్రత్యక్షంగా,పరోక్షంగా తమ గుత్తేదారులకు మద్దతుగా ఈఅక్రమాన్ని ప్రోత్సహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారన్న విమర్శలున్నాయి. ప్రధానంగా నక్కలగరుబు, రాయపట్నం,ఇల్లెందులపాడు రీచ్‌ల నుండి జరుగుతున్న అక్రమ ఇసుక తరలింపులో ఆటంకాలు లేకుండా జిల్లా స్థాయి అధికారులతో ఆదేశాలిప్పిస్తూ నర్మగర్భంగా అర్ధరాత్రిళ్ళు వ్యవహారాలను చక్కబెట్టేందుకు లైన్‌క్లియర్ చేసుకుంటున్న తీరు సిగ్గుచేటుగా మారింది. తిలాపాపం తలాపిడికెడు అన్నట్లు కట్టడిచేయాల్సిన అధికారులు 'మాకెందుకులే' అని వదిలేస్తుండడంతో అక్రమ ఇసుకదందా మూడుపువ్వులు ఆరుకాయలుగా అధికార అండదండలతో పర్యవేక్షణ వ్యవస్థ కళ్ళుమూసుకోవడంతో కొనసాగుతోంది. ఇదిలా ఉండగా అంతరాష్ట్ర పరిధిలోని ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల నుండి మధిర సబ్‌డివిజన్ మీదుగా కొనసాగుతున్న వందలాది లారీల అక్రమరవాణాపై సర్కిల్‌పరిధిలోని పోలీసుల పర్యవేక్షణా పాత్ర నామమాత్రమే అన్నది సుస్పష్టం. ఈవ్యవహారాలను పర్యవేక్షించాల్సిన ఆర్టీఎ యంత్రంగం ఎటువంటి అనుమతులులేకున్నా మార్గాన్ని క్లియర్ చేస్తూ అడపాదడపా 'ఓవర్‌లోడ్' కింద కేసులు నమోదుచేయడం పరిపాటిగా మారింది. కోట్లరూపాయల ఈఅక్రమ దందాలో ఎవరెవరిపాత్రలు దాగిఉన్నాయో అనేది జగమెరిగిన సత్యం. కాగా మధిర అదనపు ఎస్ఐ విధినిర్వహణలో బాగంగా అక్రమ ఇసుకట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారన్న విషయం ఈవ్యవహారాలను వ్యతిరేకిస్తున్న వారికి మాత్రమే సంతృప్తిని ఇచ్చేదిగా ఉందని చెప్పకనే చెప్పవచ్చు. కారణం అక్రమ ఇసుక,గంజాయి.గుట్కా, జిరో వ్యాపారాలు ఇతర అంశాలపై కొంతకాలంగా జిల్లాలో సబ్‌డివిజన్‌లో ఆకస్మికదాడులు చేసిన 'టాస్క్‌ఫోర్స్' విభాగం ఉనికే అసలు కనిపించకపోవడం ప్రభలమైన సాక్ష్యం. ఇప్పటికైనా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న అక్రమ ఇసుకతో పాటు గుట్టుచప్పుడు కాకుండా చాపకిందనీరుగా కొనసాగుతున్న అక్రమవ్యవహారాలు, కార్యకలాపాలు,వ్యాపారాలపై పర్యవేక్షణాధికార అధికారం కలిగిన యంత్రాంగాలు దృష్టిపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## సీఎం కప్ క్రీడాకారులకు ట్రోఫీ అందజేత



**ఎర్రుపాలెం, ప్రభాతవార్త :**

ఈ నెల 22న ఖమ్మం సర్ధార్ పటేల్ స్టేడియంలో ముఖ్యమంత్రి ట్రోఫీలో భాగంగా ఎర్రుపాలెం మండలానికి చెందిన క్రీడాకారులు కబడ్డీ, ఖోఖో పురుషులు, మహిళలు విభాగంలో జిల్లా స్థాయిలో 3వ బహుమతి గెలుపొందినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఎర్రుపాలెం, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దేవరకొండ శిరీష అద్యక్షతన క్రీడాకారులకు ట్రోఫీ అందజేసి మెడల్స్ ఇచ్చారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఎంపీపీ దేవరకొండ శిరీష మాట్లాడుతూ .. ఎర్రుపాలెం మండలం నుండి జిల్లా స్థాయిలో సీఎం కప్ గెలుపొందడం మండలానికి మంచి పేరు తీసుకొచ్చారని అభినందించారు. జిల్లా జట్టు నుండి రాష్ట్ర స్థాయి సీఎం కప్పుకు ఐదుగురు క్రీడాకారులు ఎంపికయ్యారని అన్నారు. కబడ్డీకు పీ.శ్రీనివాసరావు, ఖోఖోలో బాలికల విభాగంలో నాగజ్యోతి, చంద్రకళ, ఉమాదేవీ, అంజయ్య ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శీలం కవిత, తహసిల్దార్ తిరుమలచారి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎస్సై సురేష్, వ్యాయామ ఉపాధ్యాయులు చిన్న విజయరాజ్, జమలయ్య, సత్యనారాయణరెడ్డి, నాగేశ్వరరావు, త్రిపుర బీమా, సాంబశివారెడ్డి, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

**ఎర్రుపాలెం, ప్రభాతవార్త :**



నాబార్డ్ ఆదేశాల మేరకు ఏపీజీవీబీ బ్యాంకు ఎర్రుపాలెం శాఖ ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు ను ఎర్రుపాలెం మండలం సఖీనవీడు గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ .. రైతులు పంట రుణాలను సకాలంలో (సంవత్సరంలోపు) చెల్లించడం వల్ల కలిగే లాభాలను వివరించారు. బ్యాంకులో అందిస్తున్న సేవలను, పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరించారు. సంవత్సరంనకు ప్రీమియం రూ.20 చెల్లించి రూ.2లక్షల ప్రమాద భీమా, రూ.436 చెల్లించి రూ.2లక్షల జీవిత భీమాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఎల్‌సీ కౌన్సిలర్ మోహన్‌రావు, గ్రామ సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి, మేనేజర్ విజయ్, గ్రామప్రజలు, పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై సమీక్ష

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, మే26, ప్రభాతవార్త**

మహబూబాబాద్ మండ లంలోని ఓటర్లకు సంబం దించి కొత్త ఓటర్ల న మోదు, మార్పులు, చేర్పులు తదితర అంశాలపై తహ శీల్దారు కార్యాలయంలో రాజకీయ పార్టీలతో కలసి ఆర్డీవో కొమురయ్య సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దారు ఇమ్మానుయేల్, ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## క్షణికావేశంలో యువకుడు మృతి

ఇల్లెందు రూరల్, మే 26 - ప్రభాతవార్త:



ఇల్లెందు మండలంలోని ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీలో గోగుల శ్రీను పెదనద కుమారుడు గత ఏడాది కిందటనే కోల్పోవడం జరిగింది. గత రాత్రి రెండవ కుమారుడైన సాయి క్షణికావేశంలో బావిలో పడి ప్రాణాలు తీసుకున్నాడు. ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగింది. స్థానికుల కథనం ప్రకారం... ఇద్దరు కొడుకుల్ని కోల్పోయినటువంటి ఆ కుటుంబం కన్నీటి పర్యంతమయ్యారు. చుట్టుపక్కల గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు ఆ కుటుంబాన్ని చూసి దు:ఖానికి లోనవుతున్నారు. యువత క్షనిక ఆవేశానికి గురవ్వడని ఆలోచన పూరితమైన వ్యవహారశైలిగా ఉండాలని ఈ రోజుల్లో యువత ఒక సక్రమమైన మార్గాన్ని ఎంచుకొని కుటుంబం పడుతున్నటువంటి కష్టాలను చూసుకుంటూ ఆ విధంగా మెలగాలని ప్రతీ కుటుంబంలో ఉన్నటువంటి యువత తమ కష్టసుఖాలను తెలుసుకుంటూ తల్లిదండ్రులను గౌరవిసూనత వారి మాటలకు అనుగుణంగా యువత వారి కుటుంబాలకు పునరావృతం కాకుండా చూసుకోవాలి.

## వెల్ఫేర్ ఆఫీసర్ నియామకాల్లో మహిళా రిజర్వేషన్ అమలు చేయాలి

కొత్తగూడెం, మే 26 - ప్రభాతవార్త:



సింగరేణిలో వెల్ఫేర్ ఆఫీసర్ నియామకాల్లో మహిళా రిజర్వేషన్‌ను అమలు చేయాలని ఏబీవిఎకేఎస్ బీఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మాధవ్ నాయక్, ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్, ఎం. ప్రభాకర్‌రావులు అన్నారు. అన్ని వేతనాల ఒప్పందాలకెల్లా 11వ వేతన సవరణ కార్మికులకు లాభసాటిగా ఉందని పేర్కొన్నారు. హెచ్ఎంఎస్ నాయకులు అవగాహన లేని మాటలు మానుకోవాలని అన్నారు. పరీక్ష రాసిన మహిళా అభ్యర్థుల్లో ఎం.సునీత 70.65 మార్కులతో 6వ ర్యాంకు సాధించారని, జే. అనూష 66.53 మార్కులతో 10వ ర్యాంకు సాధించారని, మహిళా రిజర్వేషన్ అమలు చేస్తే వీరికి వెల్ఫేర్ ఆఫీసర్ పొందే అవకాశం ఉంటుందని, సింగరేణి రిక్రూట్‌మెంట్ విభాగం అధికారులు నిర్లక్ష్య వైఖరి వల్ల లోపభుయిష్ట విధానాల వల్ల ఈ మహిళా అభ్యర్థులు నష్టపోతున్నారన్నారు. అర్హులైన మహిళా అంతర్గత అభ్యర్థులు బీఎంఎస్ ప్రోత్సాహంతో హైకోర్టులో రిట్ పిటిషన్ వేసి న్యాయ పోరాటం చేస్తున్నారని, ఇప్పటికైనా యాజమాన్యం వివక్ష విడనాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంసింగ్, రాజమౌళి, హన్మంతు, నాగేశ్వరరావు, ఆనంద్‌లు పాల్గొన్నారు.

## సీఎంకప్‌కి జిల్లాస్థాయిలో బాక్సింగ్ జట్టు ఎంపిక

కొత్తగూడెం స్పోర్ట్స్, మే 26 - ప్రభాతవార్త:



జిల్లాస్థాయిలో జరిగిన సీఎం కప్ క్రీడా పోటీల్లో జిల్లా నుంచి నలుగురు బాక్సింగ్‌కు ఎంపిక య్యారు. వారిలో శ్రీసాయి ఉదయ్ 52కేజీల విభాగం, శ్రీసాయి రోహిత్ 48 కేజీల విభాగం, పవన్ కల్యాణ్ 56 కేజీల విభాగం, భరత్ 60కేజీల విభాగంలో జిల్లాస్థాయిలో గెలుపొందారు. టీమ్ బాధ్యతలు సత్యబాబు వహించారు. ఈ నెల 28న జరిగే రాష్ట్రస్థాయిల్లో జిల్లా నుంచి వీరు పాల్గొంటారు.

# రేగళ్లలో రెవెన్యూ, అటవీ భూములకు హద్దులు కేటాయింపు

లక్ష్మీదేవిపల్లి, మే 26 - ప్రభాతవార్త:



ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశానుసారం, కలెక్టర్ అనుదీప్ పిలుపు మేరకు, ఎంపీపీ భూక్యా సోనా, ప్రజల తరపున విజ్ఞప్తి మేరకు శుక్రవారం ఉమ్మడి రేగళ్ల పంచాయతీలోని భూ సర్వే చేయించి తక్షణమే రెవెన్యూ, ఫారెస్టు బౌండరీలను ఏర్పాటు చేసి ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న భూ సమస్యను శాశ్వత పరిష్కారం చేయాలని ఆర్డీవో స్వర్ణలత, ఎఫ్‌డీవో దామోదర్‌రెడ్డిలను ఎంపీపీ భూక్యా సోనా కోరారు. ప్రతీసారి ఏదో ఒక సర్వే అని చెప్తూ కాలయాపన చేయడం తగదని, ప్రభుత్వం నుంచి అందించే ఎలాంటి సంక్షేమ పథకాలు మా ప్రజలకు రావడం లేదని అన్నారు. దీంతో శుక్రవారం వారు వచ్చి మ్యాప్‌లను పరిశీలించారు. ఈ సమస్యను కలెక్టర్‌కు తెలియజేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఆర్ఐ నరసింహారావు, రేంజర్ శ్రీనివాసరెడ్డి, సెక్షన్ ఆఫీసర్ క్రాంతికుమార్, బీ ఆఫీసర్ రమేష్, డీఐ ధర్మారావు, సర్వేయర్ మురళీకృష్ణ, పంచాయతీల ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**- డైరెక్టర్ (పా) బలరాం**

కొత్తగూడెం, మే 26 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, మన సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు డైరెక్టర్ (పా) బలరాం గారి మార్గనిర్దేశంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో జూన్ 2 నుంచి జూన్ 22వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయించడం జరిగిందని జీఎం పర్సనల్ (వెల్ఫేర్, ఆర్‌సీ) కే.బసవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు సింగరేణిలోని అన్ని జీఎం కార్యాలయాలు, ఎస్‌టీపీపీ, సింగరేణి హెడ్డాఫీస్, సింగరేని భవన్‌లను విద్యుత్ దీపాలతో అలకరించాలని, మామిడి , కొబ్బరి, అరటి తోరణాలతో సుందరంగా అలంకరించాలని, అన్ని ఏరియాల్లో ముఖ్య ద్వారాలకు శుభాకాంక్షలు తెలిపే బ్యానర్లతో అలంకరించాలని ఆదేశించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి, తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించాలని, అన్ని ఏరియాల్లోని జీఎం కారానయలయాల్లో, గనులు, శాఖల్లో ఎస్‌టీపీపీల్లో ముఖ్య అతిథుల చేతుల మీదుగా పతాకావిష్కరణ ఉంటుందని అన్నారు. ఉత్తమ కార్మికులకు సన్మానాలు, కాలనీల్లో, వాడల్లో ర్యాలీలు చేయాలని చెప్పారు.

## మనువాద రాజ్యాంగాన్ని వ్యతిరేకిద్దాం... భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం..

కొత్తగూడెం టౌన్, మే 26 - ప్రభాతవార్త:



మనువాద రాజ్యాంగాన్ని వ్యతిరేకిద్దామని, భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందామని భారత బహుజన వైస్ చైర్మన్ డాక్టర్ గోపీనాథ్ అన్నారు. స్థానిక సూర్యా ప్యాలెస్‌లో మల్లెల రామనాతం అధ్యక్షతన జరిగిన సమావేశంలో తాళ్లూరి వెంకటేశ్వరరావు, గొల్లపల్లి దయానంద్, అబ్దుల్ బాసిత్, రమేష్‌కుమార్ మక్కడ్‌లు పాల్గొని ప్రసంగించారు. పూర్వీకులు ఎన్నో త్యాగాలు చేసి స్వాతంత్ర్యం సాధించి ఈ దేశంలో సామాజిక, ఆర్థిక రాజకీయ తదితర అన్ని రకాల అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు సమానంగా అందించి ఈ దేశంలో సామాజిక న్యాయం సాధించాలని కలలు కన్నారని, కానీ నేటి పాలకులు రైతుల నిరుద్యోగులు కార్మికుల బ్రతుకులను బజారుపాలు చేస్తూ ప్రజా సమస్యలను గాలికి వదిలేసి మతోన్మాదాన్ని రెచ్చగొట్టి కలిసిమెలిసి జీవిస్తున్న ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. ఇటువంటి ప్రమాదకర పరిస్థితుల్లో దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల కృష్ణయ్య, మండవ సుబ్బారావు, కొల్లి నాగేశ్వరరావు, కోటం రాజు, చలికంటి శ్రీనివాస్, భూక్యారమేష్‌లు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో పాడిగేదెలు మృతి

చండ్రుగొండ, మే 26 - ప్రభాతవార్త:



చండ్రుగొండ మండలం గానుగపాడు గ్రామానికి చెందిన పలువురు గేదెలు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... గానుగపాడు గ్రామానికి చెందిన ఇంజం అప్పారావు ఇంజం చింటూ, ఎన్నం వెంకన్నతో పాటు మరో వ్యక్తికి సంబంధించిన పాడి గేదెలు మేతకు వెళ్లిన క్రమంలో గత రెండు రోజుల క్రితం గాలి బీబత్సానికి విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో గ్రామంలోతో పాటు వ్యవసాయ భూముల్లో విద్యుత్ స్తంభాలు గాలి దుమారానికి విరిగాయి. అటుగా మేతకు వెళ్లిన గేదెలు మృత్యువాత పడినట్లు బాధితులు తెలిపారు. వాటి విలువ లక్షల్లో ఉంటుందని చెప్పున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

- విద్యుత్ ఏఈ నరసింహారావును వివరణ కోరగా : గేదెలు విద్యుత్‌షాక్‌తో మృతి చెందడం బాదేసిందన్నారు. మండలంలో గత కొన్ని రోజుల నుంచి గాలి దుమారం ఎక్కువగా రావడంతో ఎక్కువ స్తంభాలు విరిగి పడుతున్నాయి. ఏం జరుగుతుందో తెలియడం లేదన్నారు. మండల ప్రజలు స్తంభాలు ఎక్కడ విరిగిపడిన ఘటనలు ఉంటే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వెంటనే తమ సిబ్బందితో విద్యుత్ సరఫరా నిలిపివేసి తొలగించడం జరుగుతుందన్నారు. పశువులను మృత్యువాత పడకుండా కాపాడవచ్చని అన్నారు. దీనిలో మండల ప్రజలతో పాటు వ్యవసాయ రైతులు కూడా తమ వ్యవసాయ క్షేత్రాల్లో ఉన్న విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్న చోట్ల ముందుగానే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ఎమ్మెల్యే వనమా విస్తృత పర్యటన

**- జ్వర పీడిత బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే**



లక్ష్మీదేవిపల్లి, మే 26 - ప్రభాతవార్త: లక్ష్మీదేవిపల్లి మండలంలో చింతవర్రె గ్రామానికి అధికారులను వెంటబెట్టుకొని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు జ్వర పీడితుల కుటుంబాలను సందర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. వారి నుంచి సమాచారం



తెలుసుకున్నారు. అధైర్యపడకుండా ధైర్యంగా నేను మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. చింతవర్రె గ్రామంలో ఇప్పటికే మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారని అన్నారు. బాధితులకు ఎప్పటికప్పుడు డాక్టర్లు అందుబాటులో ఉండి వారి వైద్యాన్ని అందించాలని సూచించారు. జ్వరాలు తగ్గే వరకు డాక్టర్లు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కావాల్సిన మందులు అందుబాటులో ఉంచాలని, ఇంటింటికీ సర్వేను పకడ్బందీగా చెప్పారు. జ్వరాలను అదుపులోకి తీసుకొస్తామని, అవసరమైతే పాల్వంచ, కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేర్పించి సరైన వైద్యం అందిస్తామని అన్నారు. బాధితులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ భూక్యా సోనా, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, కొట్టి వెంకటేశ్వర్లు, ఉర్దూఘర్ కమిటీ చైర్మన్ అన్వర్‌పాషా, వజ్జా రాజు, దామోదర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుకృత, ఎంఆర్‌వో నాగరాజు, ఎంపీడీవో రమేష్, ఎంపీవో శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




## ఘనంగా జాతీయ పైలట్ల దినోత్సవం

కొత్తగూడెం టౌన్, మే 26 - ప్రభాతవార్త:



జిల్లాలోని రామవరం ఎంసీహెచ్‌లో జాతీయ పైలెట్ల దినోత్సవం ఉమ్మడి ఖమ్మం జిల్లాల ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, కొత్తగూడెం డివిజన్ సమన్వయ కర్త వసంత్, ఫ్లీట్ కో ఆర్డినేటర్ సాయికిరణ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 108 సర్వీస్‌లో బాధితులను ఆస్పత్రికి తరలించడంలో పైలెట్స్ ప్రముఖ పాత్ర పోసిస్తున్నారని అన్నారు. ముందు ముందు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలో పైలట్ల పాల్గొన్నారు.

## పనిభద్రత, చట్టబద్ధ హక్కుల కోసం పోరాడాలి

**- ఏఐటీయూసీ సమావేశంలో కూనంనేని**

కొత్తగూడెం, మే 26 - ప్రభాతవార్త:



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ హక్కులను కాలరాస్తూ కార్పోరేట్ సంస్థల కుబేరులకు కొమ్ముకాస్తోందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబ శివరావు విమర్శించారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో శుక్రవారం జరిగిన ఏఐటీయూసీ అనుబంధ ఉద్యోగ, కారఖ్మక సంఘాల జిల్లా స్థాయి జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. స్వాతంత్రోద్యమంలో నుంచి పుట్టిన ఏఐటీయూసీ నాటి నుంచి నేటి వరకు కార్మికులు, ఉద్యోగుల పక్షాన పోరాడుతూ అనేక హక్కులు, చట్టాలను సాధించిపెట్టిందన్నారు. ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం యాజమాన్యాలకు, పరిశ్రమల పెద్దలకు అనుకూలంగా మార్చే కుట్రలు చేస్తోందని అన్నారు. జూన్ 4న జరిగే ప్రజా, కార్మిక గర్జన బహిరంగ సభకు కార్మికులు, ఉద్యోగులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, నరాటి ప్రసాద్, గుత్తుల సత్యనారాయణ, సీతామహాలక్ష్మీ, రత్నకుమారి, గోను మణి, మందా నిర్మల, విజయలక్ష్మీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించండి

**- ఆర్‌జేడీ సత్యనారాయణరెడ్డి**

లక్ష్మీదేవిపల్లి, మే 26 - ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం మన ఊరు - మనబడి కార్యక్రమంలో భాగంగా కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తోందని, ప్రతీ ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించాలని పాఠశాల విద్యాశాఖ వరంగల్ ఆర్‌జేడీ సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో ఈ ఏడాది మన ఊరు - మనబడి కింద సంబంధించిన ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. డీఈవో సోమశేఖరశర్మ, ఎంఈవో జుంకీలాల్, సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, వార్డు మెంబర్ ఒట్టికొండ సాంబశివరావు, హేమచంద్రాపురం స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంల లీలా, స్కూల్ హెచ్ఎం జ్యోతిరాణి, ఎస్ఎంసీ చైర్మన్ చాంద్‌పాషా, రాధిక, సైదులు, ఏఎంఓ నాగరాజశేఖర్, ఏఎస్‌వో సతీష్, పంచాయతీ కార్యదర్శి ముజాహిద్ పాషా, ఏఎన్ఎం శాంతిప్రియ, అంగన్‌వాడీ టీచర్లు పుష్ప, అంజలి, చిన్నాదేవి, పేరెంట్స్ కల్యాణి, స్రవంతి, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## చుంచుపల్లితండాలో జెడ్పీ సీఈవో పర్యటన

చుంచుపల్లి, మే 26 - ప్రభాతవార్త:



మండలంలోని చుంచుపల్లితండా పంచాయతీలో జెడ్పీ సీఈవో, మండల ప్రత్యేక అధికారిణి విద్యాలత పర్యటించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అనంతరం పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం, నర్సరీ, డంపింగ్ యార్డు షెడ్లను పరిశీలించారు. రహదారికి ఇరువైపులా ఉన్న మొక్కలకు నీళ్లు పోయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మందా మంగమ్మ, కార్యదర్శి కుడికాల సత్యనారాయణ, ఏఈవో రఘుపతి, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాగర్జన

లక్ష్మీదేవిపల్లి, మే 26 - ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారం, పాలకుల ఎన్నికల హామీల అమలు, రాజ్యాంగ, లౌకిక వ్యవస్థల పరిరక్షణ కోసమే సీపీఐ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలో ప్రజాగర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ప్రతీ గడప నుంచి కుటుంబాల సమేతంగా సభకు కదలిరావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. జూన్ 4వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే ప్రజాగర్జన బహిరంగ సభ ప్రచారంలో భాగంగా మండలంలోని హమాలీ కాలనీ, బుడత జంగాల కాలనీ, కారుకొండ రామవరం, అనిశెట్టి పల్లి, సీతారాంపురం గ్రామాల్లో శుక్రవారం జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ప్రజల గొంతుకగా సీపీఐ పనిచేస్తుందన్నారు. లక్ష మందితో జరగనున్న ఈ బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సాబీర్‌పాషా, వై.శ్రీనివాస్‌రెడ్డి, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, నునావత్ గోవిందు, జర్పుల ఉపేందర్, సపావత్ రవి, తూర్పాటి వీరన్న, సమ్మయ్య, చిన్న సారయ్య, వేపల్లి రాము, పద్దం సారంగం, పస్తం యాకయ్య, రామారావు, కృష్ణ, శంకర్‌లు పాల్గొన్నారు.

# కార్మికులను వేధించడం మానుకోవాలి

**- హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్**



కొత్తగూడెం టౌన్, మే 26 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియా వీకే 5 షాఫ్ట్ గనిలో హెచ్ఎంఎస్ బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం గేట్‌మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్‌లో బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ... డిజిగ్నేషన్లతో సంబంధం లేకుండా అన్ని పనులు చేయాలని కార్మికులను వేధించడం మానుకోవాలని, ఒక కార్మికుడితో ఒకే రకమైన పనిచేయించాలని, ఎనిమిది గంటల డ్యూటీ సేమయంలో వివిధ రకాల పనులు చేయాలని ఒకచోటి నుంచి మరో చోటికి పంపుతూ నానా ఇబ్బందులకు గురి చేయడం సరికాదని అన్నారు. యాజమాన్యానికి అమ్ముడుపోయిన కార్మిక సంఘాలు కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గుర్తింపుసంఘం నుంచి హెచ్ఎంఎస్ పోరాట పటిమను చూసి హెచ్ఎంఎస్ యూనియన్‌లోకి శంకర్‌కోరి చేరడం జరిగిందని, తనకు జరిగిన అన్యాయాన్ని పోరాట పటిమలేని యూనియన్‌లలో ఉండి ఉపయోగం లేదని భావించి హెచ్ఎంఎస్‌లోకి చేరారని అన్నారు. రమణారావు, అనీల్‌రెడ్డినడ, అజీమ్, ఆంజనేయులు, ఆసీఫ్, చంద్రశేఖర్, యాకూబ్, బాలచందర్, దుర్గాప్రసాద్, ఖాసీం, శంకర్ కోరి, శ్రీరాంపూర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరునెల్లకే అంతా ఖతం

## హెల్త్‌సెంటర్ భవన నిర్మాణ భాగోతం
## నాసిరకం పనులతో పాడుబడుతున్న సబ్‌సెంటర్
## ఎంఎల్ఎ ఇలాకాలో ఇదీ దుస్థితి
## మళ్ళీ సరిచేస్తామంటున్న ఇంజనీర్లు

అశ్వారావుపేట/దమ్మపేట ఏజన్సీ : ప్రభాతవార్త

పంచాయతీరాజ్ వారి సిమెంట్ రోడ్ల భాగోతాన్ని మరువకముందే.,ఇదే దమ్మపేట మండలంలో ఐటిడిఎ ఇంజనీర్ల నిర్వాకం వీధికెక్కింది. ఇంతకుముందే చెప్పుకున్నట్లు ఇది రాజకీయ దిగ్గజాల గడ్డ. సరిగ్గా ఇక్కడే ప్రభుత్వ శాఖల్లోని అధికారుల పర్యవేక్షణా లోపాలతో ప్రజల సొమ్ము నిలువు దోపిడీకి గురైపోతున్నది. ఇందుకు ముష్టిమండ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణ నాణ్యతే జాతీయ రహదారిపై నిదర్శనంగా నిలబడింది. ఎక్కడో మారుమూల ప్రాంతాల్లో ఏదో కుక్కర్తి పద్దారంటే సరేలే అనుకోవచ్చు. కానీ నిత్యం లక్షలాదిమంది ఈ దారిగుండా ప్రయాణించే ప్రధాన మార్గమిది. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) నిధులతో నిర్మించిన ఈ హెల్త్ సెంటర్‌ని ఓపెన్ చేసి ఆరుమాసాలు నిండకముందే శిథిలావస్థకు చేరుకుంటున్నది. దీనికోసం రూ.16లక్షలు ఖర్చు చేశారు. రూ.16లక్షలా లేక రూ.కోట్లా అనేదాన్ని పక్కన పెడితే.,ఒక్క రూపాయి ప్రజాధనాన్ని కూడా దుర్వినియోగం చేయరాదనేది అందరికీ తెలిసిందే. దేశంలోని గ్రామీణుల ఆరోగ్య పరిరక్షణకోసం 12.04.2005 లో ఈ నేషనల్ హెల్త్ మిషన్ ని అప్పటి ప్రధానమంత్రి మన్‌మోహన్ సింగ్ జాతికి అందించారు. ఇది ఎంతో ఉదాత్తమైన ఆశయాలకోసం ఏర్పాటయింది. వైద్యులు, వైద్యానికి ఉపకరించే ఉపకరణాలు, ఔషధాలు, ఇతరత్రా సమస్త మౌలిక సదుపాయాల కల్పన కోసం ఇందులో దేశ వ్యాప్తంగా పెద్దమొత్తంలో నిధులను కేటాయిస్తారు. ఈ లక్ష్యం ఎంతో పవిత్రమైనది. అమలుకోసం పనిచేసే సిబ్బంది యావత్తూ దేశరక్షణ కోసం సైనికులు ఎంత నిబద్ధతతో ఉంటారో.,ఇందులో కూడా అందరూ అలానే



పనిచేయాలని ఎన్‌హెచ్‌ఎం మౌలిక సూత్రాల్లోనే పేర్కొన్న విషయం ఈ ఇంజనీర్లకు-కాంట్రాక్టర్లకు పట్టకపోవడం నిజంగా క్షమించరానిదే. ఎందుకు ఇంత మాట అనాల్సి వస్తున్నదంటే.,ఈ ముష్టి మండ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని 02.11. 2022 తేదీన ఎంఎల్ఎ మెచ్చా.నాగేశ్వరరావు ఓపెన్ చేశారు. ఆరోజు నుంచే ఇందులో ఆరోగ్యశాఖ వారు తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. అంటే దీన్ని ప్రారంభించి ఆరు నెల్ల 24 రోజులయింది అంతే. ఒక్కసారి ఎవరైనా ఈ నూతన భవనాన్ని చూస్తే ముక్కున వేలేసుకుంటారు. ఎక్కడి కక్కడ విథిలమై పోతున్నది. బయట కట్టిన అరుగు నాశనమైంది. గోడలన్నీ పగుళ్ళే. శానిటేషన్ వ్యవస్థ చిన్నాభిన్నమైపోయింది. మరీ ఇంత దారుణమైన నిర్మాణమా. కనీస నాణ్యత అవసరంలేదా. ఛట్టుమని ఐదేళ్ళయినా ఉండవా. నిర్మాణ సమయంలో పర్యవేక్షించాల్సి న ఇంజనీర్లేం చేస్తున్నారు. అసలు ఒకసారయినా సందర్శిం చారా. మరి ఈ దుస్థితికి వారేం సమాధానం చెబుతారు. పైగా నాణ్యతకు మా ఐటిడిఎ మారుపేరని ఘనంగా చెబుతున్నారు. ఇదే నా ఘనత. ఇదేనా మీ శాఖవారి నాణ్యత. ఇంత అస్తవ్యస్త విధానాలతో సమాజానికి మీరిస్తున్న సందేశమేంటి? ఇవి మన సొంత సొమ్ములు కావు. ప్రజలందరి ఉమ్మడి ఆస్తి. వీటిని ఈ విధంగా సర్వనాశనం చేయడానికి అటు ఇంజనీర్లకు-ఇటు కాంట్రాక్టర్లకు ఎవరిచ్చారీ హక్కు. పగిలిపోతున్న భాగాల్లో విషసర్పాలు చేరతాయి. నిత్యం అనేకమంది పేదలు ఆరోగ్య అవసరాలకోసం ఇక్కడికి చిన్నపిల్లలతో సహా కలిసి వస్తారు. జరగరానిదేదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు. ప్రభుత్వ వర్కులన్నాక కాంట్రాక్టర్లకు ఎంతో కొంత మార్జిన్‌లు సర్వసాధారణం. ఈ భవనపు మార్జిన్‌ని సదరు ఇంజనీర్లే అంచనా వేయగలరేమో. పవిత్ర కార్యాన్ని కూడా ఇలా చేసిపెట్టారు.

**పగిలింది ర్యాంపే కదా : ఇంజనీర్ వింత వాదన**





దీనిపై సంబంధిత ఇంజనీర్ ఒకరి వద్ద ప్రస్తావించగా ఆయన వాదన వింతగా ఉన్నది. "ఆ...పగిలింది ర్యాంపే కదా.,సరిచేయిస్తాంలెండి" అని సమాధానమిచ్చారు. ఈ ఇంజనీర్ సార్ కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. నిర్మాణం పూర్తయిన కేవలం ఆరు మాసాల్లోనే "ర్యాంపు" ఇలా పగిలిపోవచ్చా ? ఈ భాగానికి బిల్లులు చెల్లించలేదా ? లేక ఈ పోర్షన్ సదరు కాంట్రాక్టర్ త్యాగం చేసి నిర్మించారా ? ఒకవేళ త్యాగం చేసి నిర్మించారే అనుకుందాం కాసేపు. కాంట్రాక్టర్ అలా ఫ్రీగా చేసిన పనుల కాలపరిమితి కేవలం ఆరుమాసాలేనా ? మిగిలిన బిల్డింగ్ అంతా బాగానే ఉందంటున్నారీ సార్ గారు. మరి గోడలు బీటలువారుతున్నది నిజం కాదా ? శానిటేషన్ అస్తవ్యస్తంగా ఉందని మేమంటే మీరు అంగీకరించలేదు. మరి ఈ వార్తకు జోడించిన ఫొటోని ఒక్కసారి మీరే చూసి ఆలోచించండి. చివరిగా మీరు ఇంకోమాటన్నారు. "సరే సరిచేయిస్తామని". అసలు భవన నిర్మాణ సమయంలోనే నాణ్యతా ప్రమాణాలు పాటించాలి కానీ.,అంతా అయ్యాక ఇలా సరిచేయటాలుంటాయా. ఎందుకుండాలి ? చాలినంత ప్రభుత్వ నిధులిచ్చారు కదా. అంతా సవ్యంగానే ఉండాలి. ఒకవేళ కేటాయింపులు చాలకపోతే మానేయాలి కానీ, ఇలా కడతారా ? ఈ పరిస్థితుల్లో మీరు ఈ నిర్మాణాన్ని మళ్ళీ ఎలా సరిచేస్తారు. ఎందుకంటే ఇందాకే చెప్పినట్లు ఇవి మన ఇళ్ళల్లో సొమ్ములు కాదు. ప్రజలందరివీ.

# అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

## -మణుగూరు మున్సిపాలిటీలో పర్యటించిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, మే 26:

మణుగూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని,రూ.25 మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, అన్ని రాకల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం రాత్రి బైక్‌పైన మణుగూరు మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రతి ఒక్కరిని



ఆప్యాయంగా పలకరిస్తూ ఆయా ప్రాంతాల్లో సమస్యలు అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు నాయుడు కుంటపై రూ. 2 కోట్లతో సీసీ రోడ్లు, లైటింగ్‌తో పాటు సుందరీకరణ అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు, రూ. 5.50కోట్ల వ్యయంతో మున్సిపాలిటీ నూతన భవనం నిర్మించనున్నట్లు ప్రతి వార్డుకు కోటి రూపాయాల చొప్పున 20 వార్డుల్లో అభివృద్ధి పనుల చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సివిల్స్ ర్యాంకర్‌కు సన్మానం

చుంచుపల్లి, మే 26 - ప్రభాతవార్త:



మండలంలోని విద్యానగర్‌కాలనీలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సివిల్స్‌లో 293వ ర్యాంకు సాధించిన గ్రంధే సాయికృష్ణను, ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన నిడమురి నిఖిల్‌ను ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు. ఆర్యవైశ్య సంఘం పెద్దలు మాట్లాడుతూ... ఆర్యవైశ్య ముద్దుబిడ్డలు చక్కటి ర్యాంకులు సాధించడం గర్వకారణంగా ఉందని అన్నారు.

# పాలిటెక్నిక్ ఫలితాల్లో జిల్లాకు ర్యాంకులు

చుంచుపల్లి, మే 26 - ప్రభాతవార్త:

పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. జిల్లాలోని పాల్వంచ మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన తిప్పిరెడ్డిన మోహన్‌రెడ్డి 30వ ర్యాంకు, ఇల్లెందులోని సుందరయ్య నగర్‌కు చెందిన గొల్ల శశాంక్ 77వ ర్యాంకు సాధించారు. చుంచుపల్లి మండలం గౌతంపూర్‌కు చెందిన పందిల్ల శ్రీసాయి శివాని 143వ ర్యాంకు, లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ హమాలీకాలనీకి చెందిన కొండబత్తుల శివభవాని 78వ ర్యాంకు సాధించారు. చర్ల మండల కేంద్రం సాయినగర్‌కాలనీకి చెందిన కాకర్ల నిఖిల్ 209వ ర్యాంకు, పాల్వంచ మున్సిపాలిటీ శ్రీనగర్‌కాలనీకి చెందిన పోలెపల్లి లక్ష్మీచైత్రిక 240వ ర్యాంకు సాధించారు.

# రాష్ట్ర సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌సిప్‌లో జిల్లాకు 5 పతకాలు

కొత్తగూడెం స్పోర్ట్స్, మే 26 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఖమ్మం, సర్దార్ పటేల్ స్టేడియంలో ఈ నెల 25, 26 తేదీల్లో జరిగిన పోటీల్లో జిల్లా అథ్లెట్లు 10 మంది పాల్గొన్నగా 5 పతకాలు సాధించారు. 1 బంగారు పతకంతో పాటు 4 కాంస్య పతకాలు ఉన్నాయని అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కే.మహిధర్ తెలిపారు. భద్రాచలంకు చెందిన వర్సా రాజు 800 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, 200 మీటర్ల పరుగుపందెంలో రెండు కాస్య పతకాలు, మణుగూరుకు చెందిన పి.నవ్య లాంగ్‌జంప్‌లో కాంస్య పతకం, దమ్మపేటకు చెందిన జి.జయ్‌రాకేష్ లాంగ్‌జంప్‌లో కాంస్య పతకం గెలుపొందారని అన్నారు. వీరిని కోచ్‌లు నాగేందర్, కృష్ణలను రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్‌కార్యదర్శి సారంగపాణి, జిల్లా అసోసియేషన్ చైర్మన్ మనోహర్‌రావు, గొట్టాపు రాధాకృష్ణ, రాజేందర్ ప్రసాదలు అభినందించారు.

# యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

## -జాబ్‌మేళాలో పాల్గొన్న ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్

భద్రాచలం ప్రభాతవార్త:

గిరిజన నిరుద్యోగ యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ రంగ స్థలంలో ఉద్యోగాలు సంపాదించి జీవనోపాది పెంపొందించుకోవాలని ఐటీడీఏ సహాయ ప్రాజెక్ట్ అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ యువజన శిక్షణ కేంద్రంలో నిరుద్యోగ గిరిజన యువతకు నిర్వహించిన జాబ్‌మేళాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10వ తరగతి నుండి డిగ్రీ, ఆపై కోర్సు చేసిన గిరిజన నిరుద్యోగ యువత ఐటీడీఏ ద్వారా నిర్వహించే వివిధ ఉపాధికి సంబంధించిన శిక్షణలకు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాలో వివిధ ఆదివాసీ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజన యువతకు మూడు కంపెనీల ప్రతినిధుల సమక్షంలో వారి అర్హతలను బట్టి వివిధ ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, ఈ జాబ్ మేళాకు 105 మంది యువత పాల్గొన్నగా 56 మందికి నెలకు రూ.11వేల వేతనంతో కూడిన ఉపాధి అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, కంపెనీ ప్రతినిధులు రాజశేఖర్, రాంబాబు, సుహాసిని నరేష్, ఐటీడీఏ సిబ్బంది స్వరూప, గీత, సమ్మయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా మంత్రి పువ్వాడ

### -కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన పీఏ రవికిరణ్

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



రఘునాథపాలెం మండలం బాధ్యతండా గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త తేజావత్ శాంతి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నేపథ్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి పువ్వాడ ఫౌండేషన్ ద్వారా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని మంత్రి అజయ్‌కుమార్ పీఏ చిరుమామిళ్ళ రవికిరణ్ అందజేశారు. వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. అనంతరం రఘునాథపాలెం మండలం కేంద్రంలో నూతనంగా నిర్మాణం అవుతున్న తహిసిల్దార్ కార్యాలయాన్ని పోలీసు స్టేషన్‌ల నిర్మాణ పురోగతిని పరిశీలించారు. మండల పార్టీ అధ్యక్షులు వీరునాయక్, జిల్లా రైతు సమితి సభ్యులు మండదపు సుధాకర్, నాయకులు పెంట్యా, భూక్యా దేవా, లాలూ, రవి, లఖపతి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ జీపీ కార్యదర్శి వినతి

భద్రాచలంఅర్బన్,ప్రభాతవార్త :



భద్రాచలంలోని నాలుగవ వార్డు పరిధిలో గొల్ల బజార్‌లో పగిలిపోయిన రోడ్డును వేయాలని వీధిలో కొంతమేర పోయిన డ్రైనేజీ నిర్మించాలని ఇందిరా మార్కెట్‌లో డ్రైన్ నిర్మించాలని పాత ఎల్ఐసీ కార్యాలయం ముందు ఉన్న కల్వర్ట్ స్లోప్ చేయాలని, అదేవిధంగా పక్కనే శిథిలమైన డ్రైనేజీ స్థానంలో కొత్త డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయాలని కోరుతూ జోన్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శితో వార్డులో ఉన్నటువంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడం జరిగిందని, వీటిని స్వయంగా చూడడం కోసం రెండు రోజుల తరువాత వస్తానని కార్యదర్శి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, మాజీ 4వ వార్డు మెంబర్, జోన్ కన్వీనర్ బండారు శరత్‌బాబు, వార్డు వాసులు ఇజ్జాడ రాంప్రసాద్, రామోజీరాముడు, రేపాక రాంబాబు, పద్మనాభుని రవికుమార్, పీ.రవబాబు, చలవాది మధు, జీ.రవి, చలవాది ప్రసాద్, యు.శ్రీనివాసరావు, జీనుగు నాగేందర్‌రావు, సంక వెంకట్, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గంజాయి పట్టివేత

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలంలోని చెక్‌పోస్టు వద్ద ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు నమ్మదగిన సమాచారం మేరకు వాహన తనిఖీలు చేపట్టగా భద్రాచలం నుండి హైద్రాబాద్ వెళ్తున్న బస్సును ఆపి అందులోకి ప్రయాణికులను లగేజీలను తనిఖీ చేయగా ఇద్దరి వ్యక్తుల వద్ద నిషేధిత గంజాయి ఉన్నట్లు గమనించారు. దీంతో వారి ఇరువురిని, వారి వద్ద ఉన్న గంజాయిని అదుపులోకి తీసుకుని ఎక్సైజ్ శాఖ స్టేషన్‌కు తరలించారు. వారి వద్ద ఒక్కొక్కరి దగ్గర 3 కేజీల ఎండు గంజాయి ఇద్దరి వద్ద 6 కేజీలు ఉన్నట్లు నిర్ధారించారు. నిందితులను విచారించగా ఒడిస్సా రాష్ట్రం మల్కాన్‌గిరికు చెందిన టపాస్ సర్దార్, లక్ష్మి షగరియాగా తేలిందని వివరించారు. ఈ తనిఖీలలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీపీ భద్రాచలం జీ.లావణ్య సంధ్య, ఎస్సై ఎన్.రటన్ ప్రసాద్‌రెడ్డి, కానిస్టేబుల్స్ శ్రవంతి, సత్యనారాయణ పాల్గొన్నారు.



## ప్రారంభమైన ఆదివాసీ యువజన క్రీడా ఉత్సవాలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో భద్రాచలం జూనియర్ కళాశాల మైదానంలో మూడు రోజులపాటు అనగా 26,27,28 తేదీలలో ఆదివాసీ యువజన క్రీడా ఉత్సవాలు మొదలయ్యాయి. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ఆదివాసీ స్పోర్ట్స్ ఫౌండేషన్, ఆధార్ సొసైటీ నిర్వహణలో వివిధ మండలాల నుండి ఆదివాసీ క్రీడాకారులు కబడ్డీ, వాలీబాల్, రన్నింగ్, విలువిద్య, వ్యాయామ క్రీడలు జూనియర్, సీనియర్, మహిళల విభాగంలో సుమారు 1500 మంది క్రీడారులు మూడు రోజులపాటు ఈ క్రీడలలో పాల్గొంటారని ఆదివాసీ స్పోర్ట్స్ ఫౌండేషన్ తరపున మడివి లక్ష్మణరావు, వర్ష నాగేశ్వరరావు జాతీయ విలువిద్య క్రీడాకారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ఈ కార్యక్రమాలు నిర్వహించడం కోసం శిక్షకులు స్వచ్ఛందంగా తరలివచ్చి సుమారు 2000 మందితో జరిగే ఈ కార్యక్రమాలలో నిర్వహణ చేయడం జరుగుతుంది. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఆధార్ సొసైటీ సమన్వయ నాయకులు పొడియం బాలరాజు, పెండగట్ల కృష్ణయ్య, పోలబోయిన వెంకటేశ్వరరావు, వర్స లక్ష్మణ్, ప్రొఫెసర్ డాక్టర్ సిడం కిషోర్, భద్రాచలం స్థానిక ఆదివాసీ డాక్టర్ తెల్లం వెంకటరావు, మాజీ శాసనసభ్యురాలు కుంజా సత్యవతి, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు జయబాబు, భద్రాద్రి ఆదివాసీ సమితి నాయకులు పునేం కృష్ణదొర, రవివర్మ పాయం, నిర్వహణ కోచ్‌లు హరికృష్ణ బట్ట, కృష్ణరావు, వెంకటేశ్వర్లు, ఇతర ఫిజికల్ డైరెక్టర్ బృందం, ఆదివాసీ సంఘాల నాయకులు, ఆదివాసీ మహిళా చైతన్య శక్తి నాయకురాలు పాల్గొన్నారు. అన్ని క్రీడల నిర్వహణ బృందం కొంద్రు వీరాస్వామి, కాన్నారాజు సోయం, వీసాల కృష్ణయ్య, ఉమాదేవి, సుధారాణి, వర్ష వసంతరావు, చింపిరయ్యా తదితరులు పాల్గొన్నారు.

## చదువులలో మరింత రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

### -తహసిల్దార్ భరణిబాబు

చర్ల, ప్రభాతవార్త :

విద్యా, ఉద్యోగ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకుని ఏజెన్సీ ప్రాంతానికి మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తహసిల్దార్ భరణిబాబు అన్నారు. ఈ ఏడాది 10వ తరగతి ఇంటర్ మీడియట్‌లో ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎస్కే చారిటీ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందించారు. శుక్రవారం చారిటీ అధ్యక్షులు షేక్ షాజహాన్ అధ్యక్షతన స్థానిక శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతం నుండి ఎంతోమంది ఉన్నత చదువులు చదివి వివిద కొలువుల్లో మంచి ఉద్యోగాలు సాధించారని వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఎంపీపీ కోదండ రామయ్య జడ్పీటీసీ ఇర్పా శాంత చారిటీ అధ్యక్షులు షాజహాన్ తదితరులు ప్రసంగించారు. మొత్తం 53 మంది విద్యార్థులు సుమారు రూ.2లక్షల నగదు పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రప్రసాద్, ఎంపీటీసీ మడకం పద్మ, దొడ్డి తాతారావు, చారిటీ సభ్యులు అల్బర్‌షా, రషీద్, తదితరులు పాల్గొన్నారు.






## గ్రంథాలయ అదనపు గదుల కొరకు షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

### -కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 25వ డివిజన్ గాంధీ పార్కు నందు గ్రంథాలయం అదనపు గదుల కొరకు షెడ్ నిర్మాణ పనులకు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధుల నుండి రూ.11 లక్షలతో నిర్మాణం పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు స్థానిక కార్పొరేటర్ గోళ్ళ చంద్రకళ, డే కేర్ సెంటర్ సీనియర్ సిటిజన్ అధ్యక్షులు వెలిగేటి చంద్రమోహన్, టీ.జనార్ధన్, రాఘవయ్య, పుల్లయ్య, డీ.ఈ స్వరూపరాణి, ఏఈ నవ్యజ్యోతి, వర్క్ ఇన్స్‌పెక్టర్ సతీష్, బీసీ సెల్ 1 టౌన్ అధ్యక్షులు గౌతంబాబా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోండి

### -కర్నాటి కృష్ణ

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



ఖమ్మం 41వ డివిజన్ నందు రెడే యూస్ రీఓస్ రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) సెంటర్‌ను డివిజన్ కార్పొరేటర్ కర్నాటి క్రిష్ణ ప్రారంభించారు. డివిజన్‌లోని ప్లాస్టిక్, ఇండ్లలో ఉన్న పనికిరాని పాత ప్లాస్టిక్ ఇతర పనికిరాని చెత్త నివారణ కోసం డివిజన్ మహిళలు స్వయంగా ఈ ఆర్ఆర్ఆర్ సెంటర్‌కు అందించి ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యం కాపాడుకొనుటకు ఈ ఆర్ఆర్ఆర్ సెంటర్ చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీవో రోజా, నగర దీపిక మల్లిక, డివిజన్ జవాన్ సంపత్, డివిజన్ మహిళలు, రెహనా,మణి, రమాదేవీ, పర్వీన్, గోరీబీ, కిషోర్, శంకర్, రమణ, తదితరులు పాల్గొన్నారు.






## కళ్యాణపురంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

అశ్వాపురం,మే25,ప్రభాతవార్త.




కళ్యాణపురం పంచాయతీలో శుక్రవారం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి గుమ్మడి అరుణ ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరానికి హాజరైన రోగులను పరీక్షించి మందులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె రోగులకు వాతావరణ మార్పులద్వారా శారీరకంగా వచ్చే వ్యాధులను, వాటి నివారణ వివరించి, ఆయుర్వేద జీవనశైలి, ఔషదాల విశిష్టతను తెలిపే కరదీపికలను అందజేశారు. శిబిరంలో పారా మెడికల్ స్టాఫ్ జి రాధిక, పంచాయతీ సెక్రటరీ కె నర్స య్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపదిముర్మును అవమానిస్తున్న బీజేపీ

అశ్వాపురం,మే25,ప్రభాతవార్త.



భారత నూతన పార్లమెంటు భవన ప్రారంభోత్స వానికి రాష్ట్రపతి ద్రౌపదిముర్మును ఆహ్వానించకుండా ఉద్దేశ్యపూర్వకంగానే బీజేపీ అవమానిస్తుందని ఆదివాసి సంఘం మండల అధ్యక్షుడు పొడియం అనిల్‌కుమార్, గొల్లగూడెం సర్పంచ్ పొడియం సుజాత శుక్రవారం చింతిర్యాల క్రాస్‌రోడ్డు వున్న కొమురం భీం విగ్రహంవద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మహిళలను, గిరిజనులను అవమానించే విధంగా బీజేపీ వ్యవహరిస్తుందని, నాటి బ్రిటిష్ ప్రభుత్వ ఏజెంట్ సావర్కర్ పుట్టినరోజున పార్లమెంటు భవన ప్రారంభోత్స వాన్ని ఖండిస్తూ, రాష్ట్రపతి చేతులమీదుగా ప్రారంభోత్స వం జరపాలని లేనిపక్షంలో ఆదివాసీల ఐక్యతతో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

కరకగూడెం,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి 22 వరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్స వాలను. ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ అభిమానులు విజయ వంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్‌పార్టీ అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పిలుపు నిచ్చారు . శుక్రవారం కరకగూడెంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. పినపాక నియోజక వర్గంలోని ఏడు మండలలో గౌరవ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు ఆదేశాలతో జూన్ 2 నుంచి 21 వరకు దశాబ్ధి ఉత్స వాలను వైభవంగా నిర్వహించనున్నారని. 21 రోజుల వరకు పత్యేక కార్యక్రమాలు ఉంటాయని, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అర్థం అయ్యేలా వివరించాలని పేర్కొన్నారు..

# నాయిబ్రాహ్మణ కులవృత్తి సమస్యలపై రేగాకు వినతి

అశ్వాపురం,మే25,ప్రభాతవార్త.



నాయిబ్రాహ్మణ కులవృత్తి సమస్యలపై సంఘం నాయకులు శుక్రవారం ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావుకు మణుగూరులోని క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అందులో ప్రధానంగా తరతరాలుగా కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న తమవృత్తిలోకి కార్పోరేట్‌సంస్థలు రాకుండా చూడాలని, 2018లో నాయిబ్రాహ్మణ కో ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్‌లో ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకున్న వారికి ఒక్కొక్కరికి లక్షరూపాయలు రాయితీ రుణం మంజూరు చేయాలని, నాయిబ్రాహ్మణ ఫెడరేషన్‌కు నాయిబ్రాహ్మణుడినే చైర్మన్‌గా నియమించాలని, 50యేండ్లు దాటిన కులవృత్తిదారులకు పెన్షన్ మంజూరు చేయాలని, దేవాదాయశాఖ కళ్యాణ కట్టలలో పనిచేసే కులవృత్తిదారులను నాల్గవతరగతి ఉద్యోగులుగా రెగ్యులర్ చేయాలని, జిల్లా మండల కేంద్రాలలో నాయిబ్రాహ్మణ ఆత్మగౌరవభవనాలకు స్థలం కేటాయించాలని, అర్హులైన కులవృత్తిదారులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, కులవృత్తిదారులను కులంపేరుతో దూషించకుండా ఆంధ్రప్రదేశ్‌లో వున్నట్లుగా జీఓ జారీచేయాలని, మండలాలలో కామన్ సెలూన్ షెడ్లు నిర్మించాలని, ఐదులక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పించాలని, అర్హత కలిగిన నాయిబ్రాహ్మణుడికి ఎంఎల్‌సి పదవి కేటాయించాలని తెలిపారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అరసవల్లి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి రాచకొండ శ్రీనివాసరావు, ప్రత్యేక ఆహ్వానితులు దడిగల కొండయ్య, అశ్వాపురం పట్టణ అధ్యక్షుడు లింగంపల్లి నాగేశ్వరరావు, నాయిబ్రాహ్మణ సహకారసంఘం కార్యదర్శి అద్దంకి లక్ష్మణరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్, వైస్‌ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, గద్దల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు



మణుగూరు, ప్రభాతవార్త, మే 26:

ఈ నెల 28న మణుగూరు పట్టణంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు మణుగూరు మండల కమ్మమహాజన సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడారు. పట్టణంలోని 220 కేవీ సబ్‌స్టేషన్ రోడ్డులో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, తొలుత ఉదయం 9గంటలకు పట్టణంలో బైక్ ర్యాలీ, అనంతరం ఘనంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి నివాళిలు అర్పించడం, కేక్‌కటింగ్ కార్యక్రమాలు ఉంటాయన్నారు. భరోసా వెల్ఫేర్ కమిటీ సౌజన్యంతో రక్తదాన శిభిరం ఏర్పాటు, మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, అవుట్ డోర్ స్క్రీన్‌పై దానవీరసూరకర్ణ సినిమా ప్రదర్శన ఉంటుందని అధిక సంఖ్యలో పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో మండల కమ్మ మహాజన సంఘం గౌరవ అధ్యక్షులు దండారాధ కృష్ణ, సలహాదారులు నామా వెంకటేశ్వరరావు, అధ్యక్ష కార్యదర్శులు చెన్న కేశవులు, పూర్ణ, తిరుపతి, లోకేశ్వరరావు, భాస్కర్‌రావు, వెంకటేశ్వరరావు హరి, పుచ్చకాయల శంకర్, యాదగిరి. శ్రీను, సతీష్, రాము, దొడ్డపనేని రాంగోపాల్‌లు పాల్గొన్నారు.

## ఈ నెల 27న సీపీఐ బూత్ కమిటీల సమావేశం

మణుగూరు, ప్రభాతవార్త, మే 26:

ఈ నెల 27న సిపిఐ పినపాక నియోజకవర్గం బూత్ కమిటీల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ కార్మిదర్శి సరెడ్డి పుల్లారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్‌పాషలు హాజరుకాను న్నారని, అన్ని మండలాల పార్టీ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, బూత్ కమిటీల కార్యదర్శులు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు

## పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన కలిగి ఉండాలి

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, మే 26:



ప్రతి ఒక్కరూ పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల పరిషత్ కార్యాలయంలో పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు పర్యావరణహిత జీవనశైలిపై అవగాహన కలిగి ఉండి తమ జీవనశైలి మార్చుకోవాలని సూచించారు. తొలుత మిషన్ లైఫ్ అవగాహన ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సి ంహారావు, ఎంపీడీవో చంద్రమౌళి, తహసీల్ధార్ కె. నాగరాజు, ఎంపీవో పి. వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కేవీ రావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ప్రజాగర్జన సభను విజయవంతం చేయండి:సిపిఐ

**-మాజీ ఎంపీటీసీ కొమరం హనుమంతు, వివిధ గ్రామాల నుండి 25 కుటుంబాలు సిపిఐలో చేరిక**

ఆళ్లపల్లి ప్రభాతవార్త:

మండల పరిధిలో గల మార్కోడు గ్రామంలో ఏర్పాటు చేసిన సిపిఐ మండల స్థాయి సమావేశంలో వజ్జ పగడయ్య అధ్యక్షతన సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఆధ్వర్యంలో సూద్దరేపు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొమురం హనుమంతును సిపిఐ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కొమరం హనుమంతుతోపాటు వివిధ గ్రామాలకు చెందినటువంటి 25 కుటుంబాలు పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు తుంగలోకి తొక్కి, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న తీరుపై జూన్ 4న లక్ష మందితో నిర్వహిస్తున్న ప్రజా గర్జనను పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రజా గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, మండల కార్యదర్శి కృష్ణ, సిపిఐ గుండాల మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, సిపిఐ మండల నాయకులు మల్లిపెద్ది లాజర్, గుంతోజు శివ, ఎస్‌కే. రహీం తదితరులు పాల్గొన్నారు.




# బొడ్రాయి ప్రతిష్టాపన స్థానిక ప్రజల అభీష్టం మేరకే జరగాలి

ఇల్లెందు అర్బన్ ప్రభాతవార్త : బొడ్రాయి ప్రతిష్టాపన స్థానిక ప్రజల అభిష్టం మేరకే జరగాలని మాజి మున్సిపాల్ చైర్మన్ మడత వెంకట్‌గౌడ్ అన్నారు. శుక్రవారం విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ప్రజలనిష్ట,ఆచార, సాంప్రదాయాలు పాటిస్తూ ప్రతిష్టించిన బొడ్రాయి మూలంగానే నాడు ఇల్లందు పట్టణం దినినాభివృది చెందుతూ నేడు ఈ స్థితికి చేరుకుందని, బొడ్రాయి మహిమ మూలంగానే బొగ్గుగనులతో విరాజిల్లిందని,అదే స్పూర్తితో దానికి సమీపంలోనే మిషన్ గ్రౌండ్( జమ్మిగ్రౌండ్)లో దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటున్న సాంప్రదాయం కూడా ఉందని అన్నారు. నేడు హడావిడిగా హైరానా పడుతూ ఎమ్మెల్యే భర్త హరిసింగ్‌నాయక్ ఇల్లందు పట్టణంలో బొడ్రాయి ప్రతిష్ట అంటూ హాడావుడి చేస్తున్నారని తన భజనపరులను తన పార్టీలో పనిచేసే కొందరు నాయకులకు కుల సంఘాల ముద్రవేసి ప్రతిష్టాపన అంటూ ప్రతిష్టాపన పేరుతో చందాల కోసం వెంపర్లాడుతున్నారని మళ్లి మట్టణంలో చందాల దందాలు మొదలు పెట్టారని ప్రజలు అంటున్నారని పేర్కొన్నారు. బొడ్రాయి వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలను కుల సంఘాలను, రాజకీయ పక్షాలను , కారినమక సంఘాలను,




పురప్రముఖులను, స్వచ్ఛంద సంస్థలను, వర్తక, వ్యాపారా వర్గాలను భాగస్వాములను చేస్తు సమయత్తపరచాలి అంతేకాని బొడ్రాయి ఏర్పాటు సమయంలో నిష్టలు ఆచార సాంప్రదాయాలను నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. కానీ నేడు అన్ని వర్గాల వారిని గందరగోళానికి గురిచేసూనత ఎలాంటి అవగాహన కల్పించకుండానే హాడావుడిగా రాజకీయ దురుద్దేశంతో బొడ్రాయిని సైతం తన స్వప్రయోజనాల కోసం వినియోగించే పద్దతిలో ఎమ్మెల్యే భర్త అడుగులు పడుతుండటం విచారకరం అని అన్నారు. గత ఐదు దశాద్దాలుగా ఇల్లందు పట్టణంలో నివశిస్తూ మున్సిపాల్ చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ప్రజల అదరాభిమానాలతో ప్రజలు సేవలందించామని, పట్టణ ప్రజల ఆకాంక్ష మేరకు ఎవరిదగ్గర చందాలు వసూలు చేయకుండా దసరా, బతుకమ్మ, గణపతి ఉత్సవాలు ఇల్లందు పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించిన విషయం ప్రజలందరికి తెలుసని అన్నారు. వాస్తవానికి బొడ్రాయి ప్రతిష్టాపన ఇల్లందు గడ్డపై పుట్టి పెరిగిన ప్రజలు, పురప్రముఖులకే దక్కాల్సిన గౌరవం, స్థానిక ప్రజల హక్కు, కాని నేడు రాజకీయ రంగు పులుముతూ పదవులలో చలామణిలో ఉన్నవారి బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని రాజకీయ స్వప్రయోజన కార్యక్రమంంగా మలుసునతన్న పరిణామాలు ఆవేదనను కలిగిస్తున్నాయని ముమ్మాటికి ఇల్లందులో బొడ్రాయి ప్రతిష్టాపన స్థానిక ప్రజల అభీష్టం మేరకే జరగాలన్నారు. అదేవిధంగా వివిధ వార్డులో ఉన్న రాజకీయ పార్టీల నుండి నాయకులను సన్నదపర్చిఅన్ని కులాలకు సంబంధించిన వారి వారి ఆచార వ్యవహారాలతో అన్ని కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి అందరికి అనుకూలంగా ఉన్న సమయాన్ని ఎంచుకొని బొడ్రాయి ప్రతిష్టకు పూనుకోవాలని హితవు పలికారు. సమావేశంలో మాజి మున్సిపాల్ చైర్మన్ మడత రమాదేవి, మాజి కౌన్సిలర్ కొప్పుల ఉమారాణి, సరోజ, విజయలక్ష్మి, కమలాకర్, కోఠి, బొబ్బిలి అజయ్‌కుమార్, సతీష్, రమేష్, కోడి రాజేందర్, కోటగిరి రాజేందర్,మామిడి శివకుమార్,రాములు,వినయ్,చంద్రమౌళి,మునిఫ్ సేఖ్, పులిరాజు, రాజు భరత్,శశి నాయకులు పాల్గొన్నారు.

# 29న ఇల్లందులో జరిగే ఆతీయ సమ్మేళనం జయప్రదం చేయండి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : ఈ నెల 29న ఇల్లందు పట్టణ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళం నిర్వహించనున్నట్లు ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్ తెలిపారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హైద్రాబాద్ వెళ్లినందున నేడు జరగాల్సిన పట్టణ ఆత్మీయ సమ్మేళం 29న నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా పొడు భూములకు పట్టాలు ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ సెంటన్ ప్రారంభిచన్నుట్లు పేర్కొన్నారు. డయాలసిస్ సెంటర్ ఇల్లందుకు రావడం గొప్ప విషయమని, డయాలసిఎస్ కొరకు ఖమ్మం, కొత్తగూడెం, మహాబుబాబాద్ వెళ్లేవారిని ఇక వారికి ఇలాంటి ఇబ్బందులు ఉండవని 5బెడ్లతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతోనే పబ్లిక్ హెల్త్ నుండి 14కోట్లు రావడం జరిగిందన్నారు. అందులో నుంచి 5.76కోట్లతో బుగ్గవాగు డ్రైన్



నిర్మాణం చేప్పట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మరల 25 కోట్లు ఇవ్వగా వాటితో కౌన్సిలర్లు, ప్రజలు ఏమిఅభివృద్ధి కొరుకుంటున్నారో వాటిని పూరినత చేయనున్నామన్నారు. ఫిబ్రవి 28న డియంఎఫ్టీ 20కోట్ల నిర్మాణం, కరెంట్ ఆఫీస్ వరకు గల డివైడర్లకు, లలిత్ కళమందిర్ రోడ్డు, చెరువు కట్ట, ఆర్ అండ్ ఆర్ కాలనీలలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయన్నుట్లు తెలిపారు. ప్రజల చికరాల కోరికైనా బస్ డిపో నిర్మాణం పూర్తి అయిందని బస్సుల రాకపోకలకు ఇబ్బందులు కలుగకఉండా రూ.1.50కోట్లతో సిసి రోడ్డు పనులు జరుగుతున్నాయని పనులు పూరినత కాగానే రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఇల్లందు అభివృద్ధిని ప్రజలందరు గమనిసూనతనే ఉన్నారని, అభివృద్ధి కొరకు ముఖనయమంనరతి కేసీఆర్ రాష్ట్ర మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ తాతా మధులు ఎంతగానో సహాకారం అందించారని స్పష్టం చేశారు. ఈ నెల 29న జరిగే ఆత్మీయ సమ్మేళనానికి రాష్ట్ర మంనరతి పువ్వాడ అజయ్ కుమార్‌తో పాటు మహబూబాబాద్ యంపీ మాలోత్ కవిత,ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు రేగా కాంతారావులు హాజరు కానున్నందున పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లందు మున్సిపాల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరావు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పులిగళ్ల మాధవరావు, టీబిజీకెఎస్ ఇల్లందు ఉపాధ్యాక్షుడు ఎస్ రంగనాథ్,11వవార్డు కౌన్సిలర్ జేకే శ్రీను, ఇల్లందు పట్టణ అద్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ, పట్టణ ఇంచార్జీ సుధీర్ తొత్ల(బబ్లు) పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ తివారి, పట్టణ ఉపాధ్యాక్షుడు పివి కృష్ణారావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం దళితులను అవమానపరిచినట్టే

మహబూబాబాద్, మే26, ప్రభాతవార్త నూతన పార్లమెంట్ భవన ప్రారంబోత్సవానికి భారత దేశ ప్రథమ పౌరురాలు, రాష్ట్రపతి ద్రౌపదిముర్మును ఆహ్వానించకపోవడం దళితులందరిని అవమానపరిచినట్టే అని టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్ అన్నారు. శుక్రవారం టిపిసిసి ఎస్టి సెల్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ ఆదేశాల మేరకు బాబు జగ్జివన్‌రాం విగ్రహానికి పూలమాలలు వేసి నల్లబ్యాడ్జిలతోనిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం ప్రధాని మోడీ రాజ్యాంగవ్యవస్థలను గౌరవించకపోవడమేనని, దేశంలోని ఆదివాసి గిరిజన ప్రజానికాన్ని



అవమనపరుచడమేనని ఆయన ఆరోపించారు. భారత రాష్ట్రపతి, రాజ్యసభ, లోక్‌సభ పార్లమెంట్ వ్యవస్థలో అంతర్భాగమని, అటువంటప్పుడు రాష్ట్రపతిని పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి ఆహ్వానించకపోవడం బిజెపి ప్రభుత్వ దురుద్దేశమేనని విమర్శించారు. ఇటీవల కాలంలో యాక్సిండెట్‌లో రాష్ట్రపతి భర్త, కుమారుడు మరణించగా అగ్రకుల అహంకార పరిపాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం ద్రౌపదిముర్మును విదవరాలిగా చూస్తూ కార్యక్రమానికి ఆహ్వానించకపోవడం బిజెపి మనువాద సిద్దాంతానికి అద్దంపడుతుందని, మనుధర్మ రాజ్యాంగాన్ని ఈ దేశంలో అమలుపరుచాలని చూస్తుందని బిజెపి పాలనపై ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే బిజెపికి తగిన బుద్ధిచెబుతారని హెచ్చరించారు. అంతేగాకుండా ఈనెల 28న రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించి ఆమె చేతుల మీదుగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంబించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఇతర పార్టీలతో కలసి బైకాట్ చేస్తామని హెచ్చరించారు.

## ఉద్యోగుల కుటుంబాలకు ఆటల పోటీలు



టేకులపల్లి, ప్రభాతవార్త: సింగరేణి కాలరీస్ కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల కుటుంబాల మహిళలకు, పిల్లలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్బావ దినోత్సవం సందర్భంగా సింగరేణి హైటెక్ కాలనీలో ఆటల పోటీలు ఇల్లందు ఏరియా జీఎం షాలెం రాజు ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ పోటీలలో భాగంగా బల్ ఇన్ ద బాస్కెట్, టెడ్డీబేర్ పాసింగ్ తదితర ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు జూన్ 2న సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించే తెలంగాణ ఆవిర్బావ దినోత్స వేడుకలలో జీఎం షాలెం రాజు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని కోయగూడెం ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్ తెలిపారు. కార్యక్రమంలో డివైపియం పి.కృష్ణ, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మానుకోటలో వాహన తనిఖీలు

మహబూబాబాద్, మే26, ప్రభాతవార్త



జిల్లాకేంద్రంలోని నెహ్రుసెంటర్‌లో ట్రాఫిక్ ఎస్సై వి.భద్రునాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టారు. ఎర్రటి ఎండలో సైంత ట్రాపిక్ సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తూ పత్రాలు సరిగా ఉన్నాయో లేవో అని, డ్రైవింగ్ లైసెన్స్ తదితర పత్రాలు సరిగ్గా ఉన్నాయో లేవో చూసి వాహనాలను పంపిస్తున్నారు. సరైన ప్రతాలు లేని వాహనాలకు జరిమానాలు విదిం చారు. జిల్లాకేంద్రంలో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ నిబందనలు సక్రమంగా పాటిస్తున్నారు. ఈమద్య కాలంలో పట్టణంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు తమ వెంట వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్, టూవీలర్ వారు తప్పకుండా హెల్మెంట్‌ను వాడాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని సూచించారు. అదే విధంగా చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వొద్దన్నారు. తమ వాహనాలపై పెండింగ్ చలానాలు ఉంటే వాటిని మీసేవా, ఆన్‌లైన్‌లో చెల్లించి ట్రాఫిక్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఇటీవల ఎస్పి శరత్‌చంద్రపవార్ ట్రాఫిక్ సిబ్బందికి ఎండ నుండి ఉపశమనం పొందేందుకు గోడుగు, కూలింగ్‌గ్లాస్, వాటర్ బాటిల్లు ఇవ్వడం వల్ల మేము ఎండలో సైతం విదులు నిర్వహిస్తు న్నామన్నారు. అ ఈ కార్యక్రమంలో సిబ్బంది జి.రాంచంద్రు, డి.రాంచంద్రు పాల్గొన్నారు.

## సబ్సిడిపై పచ్చిరొట్ట విత్తనాలు

మహబూబాబాద్, మే26, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రాథమిక రైతుసేవా కేంద్రం నందు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ గుండా రాజశేఖర్ రైతులకు సబ్సిడిపై పచ్చిరోట్ట విత్తనాలు జీలుగ, జనుమును శుక్రవారం అందజేశారు. అనంతరం సమితి మండల కోఆర్డినేటర్ తేళ్ల శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ నాయిని రంజిత్, మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డితో కలసి ఆయన మాట్లాడుతూ.. పచ్చిరోట్ట విత్తనాలు పంటలకు బలాన్ని ఇవ్వడంతో నాణ్యమైన అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. దీనిద్వారా రసాయనిక ఎరువులు వాడటం తగ్గించడం వలన పెట్టుబడులు తగ్గుతాయన్నారు. 30కిలోల జీలుగు బస్తా ధర సబ్సిడిపోను రైతువాటా రూ. 843, 40కేజిల జనుముధర సబ్సిడిపొను రైతువాటా 1225గా ఉందని తెలిపారు. మహబూబాబాద్ మండలంలో 600క్వింటాళ్ల జీలుగు, 150క్వింటాళ్ల జనుము అందుబాటులో ఉందని తెలిపారు.

# దమ్మపేట నుండి విజయవాడ బస్సును పునరుద్ధరిస్తాం: డియం.రాజ్యలక్ష్మీ

**మాభూమి మాకివ్వండి-లేదంటే బస్సులు నడపండి : వార్తా కథనానికి స్పందన**

*దమ్మపేటరూరల్,మే 26 ప్రభాతవార్త :*

" మాభూమి మాకివ్వండి-లేదంటే బస్సులు నడపండి " వార్తా కథనానికి సత్తుపల్లి ఆర్టీసి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మీ శుక్రవారం స్పందించారు. ఈ నెల 23 వతేదీన వార్త దినపత్రికలో ఈ విషయమై ప్రత్యేక కథనాన్ని ప్రచురించడం జరిగింది. అనేకమార్లు వివిద ధరఖాస్తులు పెట్టినా, మాజీ యంయల్ఏలకు, ప్రస్తుత ఎంఎల్ఏ లకు ఈవిషయం పై ధరఖాస్తులు పెట్టినా ఎవరూ స్పందించలేదు. శుక్రవారం ఆమె పట్టణంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల బస్మేళా కార్యక్రమాన్ని ప్రారంబించడానికి డియం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని కలిసి నిరుపయోగంగా ఉన్న దమ్మపేట బస్టాండ్ పరిస్థితి గురించి మీరు ఎలా స్పందిస్తారని అడిగిన ప్రశ్నలకు జవాబు ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ ఇప్పటికే ఈ బస్టాండ్ ను అన్యూస్డ్ బస్టాండ్ గా రికార్డుల్లో నమోదు చేశామన్నారు. మీరు వ్రాసిన వార్తా కథనాలను, వివిద గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదులను మా ఉన్నతస్థాయి అధికారులకు పంపించామని, వారి ఆదేశానుసారం చేస్తామన్నారు. ఇప్పటికే ఈ బస్టాండ్ ఆవరణాన్ని బిపిసియల్ పెట్రోల్ బంక్ ఏర్పాటుకు టెండర్లు పూర్తయ్యాయని, త్వరలోనే వారు వచ్చి అంచనా వేసుకొని పనులు ప్రారంభిస్తారని తనకున్న సమాచారాన్ని తెలిపారు. విద్యార్ధులకోసం ప్రతి రోజు ఉదయం,సాయంత్రం స్కూల్ ట్రిప్ ఒకటి ఆర్టీసి వేస్తుందిగా అన్నారు. మండలపల్లి నుండి దమ్మపేట లోనికి రావాలంటే అధనంగా స్టేజి పెరుగుతుందని, అంతేగాక అధనపు భారం కూడా సంస్థపై పడుతుందని తెలిపారు. ప్రజల కోరిక మేరకు గతంలో తిరిగిన అశ్వారావుపేట నుండి వయా దమ్మపేట మీదుగా విజయవాడ వెళ్ళుటకు ఉదయం 6.15 నిమిషాలకు ఉన్న ఎక్స్ప్రెస్ ని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. దీనిని కూడా సోమవారం నుండి అమలుజరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దమ్మపేటకు బస్సులు వచ్చేలా వివిద మీడియా వారికి , పాత్రికేయులు ప్రచురించిన సామాజిక కథనాలతో బస్సులు రావడానికి కృషిచేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## రోజుకో సాకు పేరుతో విద్యుత్ సరఫరా నిలిపివేత



*అశ్వారావుపేట రూరల్, మే 26 ప్రభాతవార్త:*

మండలంలో రోజుకో సాకు పేరుతో విద్యుత్ సరఫరా నిలిపి వేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొగళ్ళపు చెన్నకేశవరావు పేర్కొన్నారు. ఈ నేపధ్యంలో శుక్రవారం విద్యుత్ సబ్స్టేషన్లో ఎఇకి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు కరంట్ పోతే వార్త ఇప్పుడు కరెంట్ ఉంటే వార్త అంటూ రాష్ట్రంలో 24గంటలు పంటలకు విద్యుత్ సరఫరా ఇంటూ మాట ఇచ్చి గద్దెనెక్కిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం కరెంట్ కోతలతో ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తుందని ఎద్దేవా చేశారు. దీంతో చిన్నారులు, వృద్దులు అనేక ఇబ్బందులు పడుతుండగా రైతులకు సాగు చేస్తున్న పంటలు ఎండి పోతున్నాయని అన్నారు. మరోవైపు అదనపు వినియోగం పేరుతో కరెంట్ బిల్లులను అదనపు భారాలు వినియోగదారులపై మోపుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ప్రజలు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎస్కె పాషా, ఎంపిటిసి వేముల భారతి, తగరం రాజేష్, రమాదేవి, వెంకన్నబాబు, అంజి, అమర్నాద్ తదితరులు పాల్గొన్నారు.

## అందని మిషన్ భగీరథ నీరు

### ట్యాంకర్తో నీటి సరఫరా



*నడిగూడెం, మే 26 ప్రభాతవార్త*

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ నీరు పలు గ్రామాలకు అందని పరిస్థితి నెలకొంది. నిర్వహణ లోపం కారణంగా భగీరథ నీటిపై ఆధారపడిన ప్రజలు వేసవిలో ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. మండలంలోని కరివిరాల గ్రామంలో 50 డబుల్ బెడ్రూమ్ ఇళ్లు నిర్మించి పంపిణీ చేశారు. మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామపంచాయితీ ట్యాంకర్ ద్వారా నిత్యం నీటి సరఫరా చేస్తున్నారు. మిషన్ భగీరథ ట్యాంకు ఉన్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుందని పలువురు అంటున్నారు. నిత్యం ట్యాంకర్తో నీటిని సరఫరా చేయడం ఇబ్బందిగా మారింది. నీళ్ల పట్టుకుని ఇళ్లల్లోని గాబులు, డ్రమ్ముల్లో ఉంచగా ఎండ వేడిమికి వేడెక్కుతున్నాయని ఫలితంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అంటున్నారు. మిషన్ భగీరథ ట్యాంకర్ ద్వారా నీరు సరఫరా చేస్తే ఇబ్బందులు తొలగనున్నాయి.

## విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలిపిన యాదవ సంఘం



*దమ్మపేట ఏజెన్సీ,మే 26, ప్రభాతవార్త:*

2022- 2023 విద్యా సంవత్సరానికి గాను పదోతరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ,విద్యార్థులను యాదవ సంఘం శుక్రవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. సంఘం అఖిలభారత ఉపాధ్యక్షులు, మచ్చా శ్రీనివాసరావు, దొడ్డకుల రాజేశ్వరరావు, జోను భోయిన శ్రీనివాసరావు, నూనె నాగశ్రీనివాసరావులు విద్యార్థులను సన్మానించారు. దమ్మపేటకు చెందిన తేజా, నాగ మనోజ్, మండలపల్లి గ్రామానికి మానిగల స్వరూప, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు సంతోషంగా ఉందన్నారు. అలాగే పదోతరగతి ఫలితాలలో నాచారం గ్రామానికి శ్రీలక్ష్మీ అత్యుత్తమ మార్కులు సాధించినందుకు ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందనలు తెలిపారు. యాదవులు అన్ని రంగాలలో రాణించాలని వారు ఆకాంక్షించారు.

## పశువైద్యాధికారిని సన్మానించిన యాదవులు



*దమ్మపేట ఏజెన్సీ,మే 26, ప్రభాతవార్త:*

యాదవులకు గొర్రెల యూనిట్ల పంపిణీలో విశిష్ట సేవలందించిన మండల పశువైద్యాధికారి మన్యం రమేష్ బాబును అఖిలభారత యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యమంలో యాదవ సంఘం ఉపాధ్యక్షులు చక్రాల మల్లేశ్వరరావు, ఎర్రగొర్ల రాధాకృష్ణ, సాయిద నర్సింహారావు, హరిబాబు, ముళ్లపూడి వెంకటేశ్వరావు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ పాఠశాలలో పోస్టుల భర్తీకి ఆహ్వానం

*అశ్వారావుపేట టౌన్, మే 26 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో గల మైనార్టీ బాలికల పాఠశాలలో ఖాళీగా గల టీచింగ్ పోస్టుల(అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన) భర్తీకి ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టి సంగీత శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో ఉర్దూ1, పిజిటి ఇంగ్లీష్ 2 పోస్టులకు గాను ఆసక్తి గల టీచింగ్ అనుభవం కలిగిన అభ్యర్థులు ఈనెల 29 నుండి జూన్ 4వ తేదీ లోపు బయోడేటా, సంబంధిత సర్టిఫికెట్లతో పాఠశాలలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. వివరాలకు 7995057877, 7396045715 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.




## పామాయిల్ సాగుపై రైతులకు అవగాహన



*దమ్మపేట, మే 26 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నాగుపల్లి పంచాయతీ కార్యాలయంలో పామాయిల్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయిల్ఫెడ్ డివిజనల్ మేనేజర్ బాలకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పామాయిల్ సాగు విస్తరణలో భాగంగా రైతులకు అనేక ప్రోత్సాహకాలు రాయితీలు కల్పిస్తుందని అన్నారు. ఎరువులు, డ్రిప్ సౌకర్యాలను సబ్సిడీపై అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో అధికశాతం రైతులు పామాయిల్ సాగు చేస్తున్నారని తెలిపారు. రైతులు ఈ సాగుపై మరింత మక్కువ చూపించి అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ఫెడ్ సిబ్బంది రాధాకృష్ణ, హెచ్.ఒ సందీప్, నాగుపల్లి సర్పంచ్ ఇస్లావత్ శ్రీను, ఉప సర్పంచ్ కందిమల్ల సర్వేశ్వరావు, ఆయిల్ఫామ్ ఫీల్డ్ ఆఫీసర్లు అప్పారావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ ఫేజ్ 2పై శిక్షణ కార్యక్రమం



*దమ్మపేట, మే 26 ప్రభాతవార్త:*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛభారత్ ఫేజ్2పై మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధిహామీ సిబ్బందికి, పంచాయతీ సర్పంచ్లకు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన ఈ శిక్షణలో బహిరంగ మల విసర్జన లేని పంచాయతీలు తడి, పొడి, చెత్తను గృహ స్థాయిలోనే వేరు చేసి డంపింగ్ షెడ్లకు తరలించి తడి చెత్తల నుండి ఎరువులను తయారు చేయడం, సేకరించిన ప్లాస్టిక్ను అమ్మడం ద్వారా గ్రామ పంచాయతీకి ఆదాయం పెంచడం, పంచాయతీలలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడంపై ప్రజలకు అవగాహన పెంచడంపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, ఎంపిడిఒ నాగేశ్వరావు, ఎంపిఒ రామారావు, ఎపిఒ సుధాకర్రావు, సర్పంచ్లు ఉయ్యాల చిన్నవెంకటేశ్వర్లు, మడివి దుర్గ, పాశం సుగుణ, తోట రాజు, కుర్సం శ్రీను, వెంకమ్మ, ట్రైనీలు రేవతి, వలీ పాల్గొన్నారు.

## గొత్తికోయలకు వాటర్ రోలర్స్ పంపిణీ



*అన్నపురెడ్డిపల్లి, మే 26, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ శాంతినగర్ శివారులో నివాసముంటున్న గొత్తికోయలకుటుంబాలకు శుక్రవారం మండల అభివృద్ధి అధికారి అన్నపూర్ణ వాటర్ రోలర్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ ఐటిడిఏ నుండి మంజూరయిన 20 వాటర్ రోలర్స్ ను వారికి అందజేయటం జరిగిందని,దూర ప్రాంతాల నుండి నీటిని తెచ్చుకునేందుకు ఇవి సులభంగా ఉంటాయని అన్నారు. ఈమె వెంట సర్పంచ్నున్నా బసవయ్య, కార్యదర్శి రమేష్, సిబ్బంది ఉన్నారు.

# ఎన్‌టిఆర్‌కు భారతరత్న అవార్డు ప్రకటించాలి

## తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం

వైరా, మే2,ప్రభాతవార్త:

వైరా నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు బసవతారక చిత్రపటంతో పార్టీ కార్యకర్తలు ప్రదర్శన నిర్వహించారు. పాత బస్టాండ్



సెంటర్‌లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కృషి చేసిన మహానుభావుడు ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలు ఒక పండుగలా జరపాలని కోరారు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నింపిన మహానుభావుడు ముఖ్యమంత్రిగా బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఎన్‌టిఆర్‌కు భారతరత్న అవార్డు ప్రకటించాలని, తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు



పార్టీ కార్యకర్తలు కష్టపడాలని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తుందని, వైరా నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థిని నిలబెడతామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, అధికార పార్టీని వదిలిన పొంగులేటి ఏ పార్టీలో చేరకుండా ఆత్మీయ సమ్మేళనాల పేరుతో జనాన్ని ఇబ్బందులు గురి చేస్తున్నారని, అధికార పార్టీ నేతలను ఖమ్మం జిల్లాలో అసెంబ్లీ గేటు దాటనీయనని ప్రకటనలు చేసే కంటే తెలంగాణలో బలంగా ఉన్న తెలుగుదేశం పార్టీలో చేరి మొత్తం ఖమ్మం జిల్లాలో 10 సీట్లు గెలిపించుకొని తీరుతామని, ఎన్‌టిఆర్ విగ్రహాల ఏర్పాటులో కొంతమంది రాజకీయం చేస్తున్నారని, విదేశాల్లోనే అనుమతించారని ఆవిష్కరించారు. ఖమ్మంలో ఎన్‌టిఆర్ విగ్రహం ఆవిష్కరణ అడ్డుకోవడం బాధాకరం అని, కృష్ణుడు రూపంలో ఇన్నాళ్ళు లేని అభ్యంతరం ఇప్పుడు పెట్టడం తప్పు ఎన్‌టిఆర్ విగ్రహం వాతావరణ కాలుష్యాన్ని పెంచుతుందని, సుప్రీంకోర్టులో వాదిస్తున్నారని అన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని, ఇలాంటి రాజకీయాలు పనికిరావని, అందుకే ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకల సందర్భంగా వైరా నియోజకవర్గస్థాయిలో వైరా తెలుగుదేశం పార్టీ ఆఫీస్ వదనద ఏర్పాటు చేసిన మినీ మహానాడుకు అన్ని మండలాల నాయకులు కొయ్య నృత్యంతో వైరా పట్టణంలో ర్యాలీగా వస్తూ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం కామిశెట్టి కళ్యాణ మండపంలో భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. కార్యకర్తలకు అభిమానులకు,



కార్యకర్తలకు, నాయకులకు వైరా మండల తెలుగుదేశం పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు, జిల్లా మహిళా కార్యదర్శి రజిని, ఏన్కూరు ఎంపిపి ఆర్ఎం వరలక్ష్మి, జిల్లా నాయకులు అప్పారావు, మండల అధ్యక్షులు తాతా సుధాకర్, రామకృష్ణ, పోలేరి రామారావు, మందపూడి శ్రీను, వైరా మండల పార్టీ అధ్యక్షులు చెరుకూరి చలపతి, వైరా టౌన్ అధ్యక్షులు కిలారు సురేందర్, పరస రామకృష్ణ, రమేష్, అయ్యప్ప, మురళి, శ్యాంసుందర్, చింతల శ్రీను, రామారావు, పరుచూరి రాము, సేవా కాంతారావు, సూర్యదేవర వెంకటకృష్ణ, మండలాల నుంచి మహిళలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



కారేపల్లి, ప్రభాతవార్త, మే 26

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సింగరేణి మాజీ ఎంపిపి బిఆర్ఎస్ మహిళా అధ్యక్షులు బానోతు పద్మావతి అన్నారు. సింగరేణి మండలం సూర్యాతండా పంచాయతీలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి చూపుతో బాధపడుతున్న ప్రజలకు ప్రభుత్వం నేరుగా శిబిరాలు ఏర్పాటుచేసి వైద్య సౌకర్యం కల్పిస్తుందన్నారు కంటి శస్త్రచికిత్స అవసరమైన వారికి ప్రభుత్వమే జిల్లా కేంద్రంలో వైద్య సదుపాయాలు సమకూరుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. త్వరలోనే గృహలక్ష్మీ పథకం ద్వారా నిరుపేద బలహీనవర్గాల వారికి ఇల్లు కట్టుకునేందుకు రూ. 3లక్షలు అందజేస్తుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికి దరి చేరేలా బిఆర్ఎస్ నేతలు విస్తృత ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చేయరాదు: కంటి వైద్య నిపుణులు శ్యామ్‌బాబు

వైరా, మే26,ప్రభాతవార్త:

వైరా మండలం సిరిపురం గ్రామంలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ వారి సహకారంతో ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన వార్షికోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ సోషల్ మొబలైజర్ ఎక్కిరాల రామదాసు అధ్యక్షతన వహించి మాట్లాడుతూ మన గ్రామంలొఓ బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటి వైద్యనిపుణులు వుంద్రు శ్యామ్‌బాబు, ఏఎన్ఎం సత్యవతి హాజరై మాట్లాడుతూ గ్రామంలో ఎవరు కూడా బాల్యవివాహాలు చేయకూడదని, ఎవరైనా బాల్యవివాహాలు చేసినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వారిపై నాన్ బెయిలబెల్ కేసులు పెట్టడం జరుగుతుందని, కావున గ్రామంలో ఎవరు కూడా బాల్యవివాహాలను ప్రోత్సహించకూడదని చెప్పారు. సంస్థ కోఆర్డినేటర్ రాంబాబు మాట్లాడుతూ బాలలపై జరుగుతున్న లైంగిక దాడులను ఖండించారు. అలాగే గ్రామంలో



ఎవరూ కూడా బాల్యవివాహాలు చేయకూడదదని, అలాగే చేస్తే వారిపై కఠినచర్యలు తీసుకోబడుతుందని చెప్పారు. ఎవరైనా బాల్యవివాహాలకు పాల్పడితే వెంటనే ప్రభుత్వ అధికారులకు సమాచారం అందించాలని, చైల్డ్ లైన్ డిపార్ట్‌మెంట్ 1098 కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సత్యవతి, ఆశా వాలంటరీ జయమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిధుల వినియోగంపై విచారణ చేపట్టాలి

కారేపల్లి, ప్రభాతవార్త, మే 26



కారేపల్లి గ్రామ పంచాయతీలో ప్రభుత్వం విడుదల చేసిన నిదుల వినియోగంపై విచారణ చేపట్టాలని బిఆర్ఎస్ నేతలు జడల వెంకటేశ్వర్లు, కారేపల్లి పంచాయతీ 10 వ వార్డు సభ్యులు, జమా మసీదు కమిటి మాజీ అధ్యక్షులు గౌసుద్దీన్ అన్నారు. కారేపల్లిలో శుక్రవారం మాట్లాడుతూ గతంలో పంచాయతీకి మంజూరైన నిధుల విషయంలో అక్రమాలు జరిగాయని చేసిన పిర్యాదులపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల పంచాయతీకి రూ. 12లక్షలు జమ అయ్యాయని డ్రా చేసిన వివరాలను వెల్లడించాలని కోరారు. పంచాయతీలో పారిశుద్యం, డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు పంచాయతీలో అభివృద్ధిలో వేగవంతంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా అవసరాలను గుర్తించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండల అధికారులు పంచాయతీ అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు.

## మోహన్‌రావు పెళ్లిరోజు వేడుకలు

వైరా, మే26,ప్రభాతవార్త:

జిల్లా వైరా 320ఈ గవర్నర్ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ పిఎంజెఎఫ్ తీగల మోహన్‌రావు పెళ్లిరోజు వేడుకలను వైరా క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఆర్‌టిసి బస్టాండ్‌లో మీల్స్ ఆన్ వీల్స్ సర్వీస్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ నందు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. స్థానిక వాసవి కళ్యాణ



మండపంలో జరిగిన కార్యక్రమంలో కేక్ కటింగ్ చేసి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు, మంజుల దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని 10 మంది నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన అనంతరం కేక్ కటింగ్ చేసి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సెక్రటరీ రాయపూడి వెంకటేష్, జిల్లా మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు,కొల్లా రాంబాబు, గజ్జల కృష్ణమూర్తి, ఏపూరి రాజారావు, వై.బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

వైరా, మే26,ప్రభాతవార్త:



లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో శుక్రవారం విడిజి2ఈ నంబూరి మధుసూదన్ రావు, వైష్ణవి ఫుడ్స్ ప్రైవేటు లిమిటెడ్ వారు గవర్నమెంట్ హాస్పిటల్ వైరా నందు, వైరా ఎస్‌బిఐ బ్యాంకు ముందు రోహిణికార్తె సందర్భంగా పేషెంట్లకు ప్రజలకు ఉచితంగా శుక్రవారం 200 మజ్జిగ ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ చింతోజు నాగేశ్వరరావు, రీజనల్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్, గజ్జల కృష్ణమూరినత, ఏపూరి రాజారావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, రాయల కృష్ణారావు, డాక్టర్ టి.ఉదయలక్ష్మి, డాక్టర్ బాంధవిచౌదరి, జి.ధనలక్ష్మి, ఎస్.విజయలక్ష్మి, ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## వీరబాబును పరామర్శించిన బానోతు మదన్‌లాల్

వైరా, మే26,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాల్గో వార్డులో తోటకూర వీరబాబును వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ పరామర్శించారు. ఇటీవల తోటకూర వీరబాబు తొంటి వద్ద సర్జరీ చేయించుకున్న విషయం తెలుసుకున్న మదన్‌లాల్ వీరబాబు ఇంటికెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, రాచబంటి నాగేశ్వరరావు, యండ్రాతి గోపాలరావు, నల్లమోతు లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.






# తుంబూరు గ్రామంలో ఉద్రిక్తత

## ఇరు వర్గాల మధ్య ఘర్షణ
## రంగ ప్రవేశం చేసిన పోలీసులు

*సత్తుపల్లి, మే 26, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండలం తుంబూరు గ్రామంలో ప్రభుత్వ భూమి వద్ద ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావారణం నెలకొని తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ బి. రాము ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకొని వడ్డెర కులస్థులు, దళిత వర్గానికి చెందిన ఇరు వర్గాల మధ్య భూ వివాదంలో చోటు చేసుకున్న సంఘటన తీవ్ర స్థాయిలో నెలకొనడంతో ఆ ప్రాంతం శుక్రవారం 2 గంటల పాటు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెవెన్యూ వర్గాలు మరియు గ్రామస్థుల వివరాల ప్రకారం తుంబూరు గ్రామానికి చెందిన వడ్డెర కులానికి చెందిన దాదాపు 50 కుటుంబాల వారికి పైగా సర్వే నెంబర్ 34 లో ప్రభుత్వానికి చెందినటువంటి సుమారు 18 ఎకరాలు గుట్టలలో రాళ్ల కొట్టుకుంటూ జీవిస్తున్నారు. ఈ వడ్డెర కులానికి చెందిన వారు దాదాపు 50 ఏళ్లకు పైగా రాళ్ల కొట్టుకుంటూ జీవిస్తూ అట్టి గుట్టల నడుమ ఉన్న



భూమని చదును చేసుకొని జీవిస్తున్నారు. వడ్డెర సొసైటీగా ఏర్పడి తాము ఈ భూమిని లీజుకు తీసుకొని రాళ్ల కొట్టుకొంటూ కొన్ని ఏళ్ల నుంచి జీవిస్తున్నామని వడ్డెర సొసైటీ బాధ్యులు తురక వెంకటస్వామి, తురక వీరస్వామి, ఏడు కొండలు, సత్యం, పెద్ద ఏడు కొండలు, చిన్న ఏడుకొండలు తదితరులు పేర్కొంటున్నారు. దీని సమీపంలోని మరో 10 ఎకరాలు అసైన్డ్ భూమి అటు వైపుగా వెళ్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణం కోసం మట్టితీయడానికి ఆ శాఖ అధికారులు మట్టి తోలకాలు జరుపుతున్నారు. ఇట్టి ప్రభుత్వ స్థలాలల్లో నిరుపేద దళితులు చాలా మంది ఇండ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి ఇక్కడ ఇళ్ల స్థలాలు కేటాయించాలని సిపీఎం పార్టీ నేతృత్వంలో మోరంపూడి పాండు, జె. శ్రీనివాసరావు, ఎం.




సత్యనారాయణ, రాజబాబు తదితరుల ఆధ్వర్యంలో రాళ్లగుట్ట ప్రదేశం వద్దకు రావడంతో ఆ ప్రదేశం వద్ద ఉన్న వడ్డెరలకు, మరియు దళితులకు వాదోపవాదాలు మరో దశలో తోపులాట సైతం జరిగి తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ బి. రాము తమ సిబ్బందితో హుటా హుటిన ప్రదేశం వద్దకు చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇరు వర్గాల వారికి సర్ది చెప్పి తహసీల్దార్ శ్రీనివాస్ దగ్గరికి పంపించి వివాదం సద్దుమనిగేలా చూశారు. అనంతరం సిపిఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి బాధితులు మమోరాండం ఇవ్వడం జరిగింది. ఇట్టి భూమిని సర్వే చేయించి న్యాయం చేస్తామనిన తహసీల్దార్ శ్రీనివాస్ చెప్పారు.

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*తల్లాడ, మే 26, ప్రభాతవార్త*

తల్లాడ నుండి కొడవటిమెట్ట రోడ్డుకు రూ. 5.5 కోట్లు మంజూరు చేయటంతో టీఆర్ఎస్ శ్రేణులు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి అధ్యక్షతన నారాయణపురం, తల్లాడ, కొడవటిమెట్ట గ్రామాలకు చెందిన కార్యకర్తలు, నాయకులు ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించి, పాలాభిషేకంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కిష్టారం, జేవీఆర్ ఓసీలలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్‌లు

*సత్తుపల్లి, మే 26, ప్రభాతవార్త:*

సత్తుపల్లిలోని కిష్టారం, జేవీఆర్ ఓసీలను మరియు డీజిల్ బంక్‌లను కొత్తగూడెం ఏరియా సింగరేణి డైరెక్టర్‌లు ఎస్‌వికె శ్రీనివాస్ (ఆపరేషన్), జి. వెంకటేశ్వరరెడ్డి (పిఅండ్‌పి) లు శుక్రవారం సందర్శించారు. అనంతరం జిఎం చాంబర్ గెస్ట్‌హౌస్ నందు పై ఓసీల ద్వారా బొగ్గు ఉత్పత్తి మరియు ఓబీల వెలికి తీత గురించి సత్తుపల్లి జేవీఆర్ ఓసీ నందు ఏర్పాటు చేసిన సీహెచ్‌పి ద్వారా జరిగే బొగ్గు రవాణా గురించి బెల్టుల ద్వారా బొగ్గు రవాణాకు ఎటువంటి ఆటంకం కలగకుండా బెల్టు జాయింట్‌లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సమీక్షా సమావేశంలో డైరెక్టర్‌లు శ్రీనివాస్, వెంకటేశ్వరరెడ్డిలు సూచించారు. అదే విధంగా కిష్టారం ఓసీలోని వ్యూ పాయింట్ ద్వారా కిష్టారం ఓసీ బొగ్గు ఉత్పత్తిని పరిశీలించి





వర్షాకాలం బొగ్గు ఉత్పత్తికి ఎటువంటి ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కిష్టారం ఓసీ గ్రామ ప్రజలకు దుమ్ము మరియు శబ్ద కాలుష్యం తగ్గించడం కోసం కిష్టారం ఓసీ లోపల డంప్‌లను ఏర్పాటు చేసి డంప్‌లపై మొక్కలు పెంచాలని వారు సూచించారు. అనంతరం జేవీఆర్ ఓసీలోని డిజిల్ బంక్‌ను సందర్శించి డీజిల్‌ను అన్‌లోడ్ చేసే సమయం నుండి డంపర్ వామనాలలో నిలిపే సమయం వరకు డిజిల్‌ను ఆదా చేయడానికి తీసుకునే చర్యలు గురించి సంబంధిత అధికారులతో డైరెక్టర్‌లు సుదీర్ఘంగా చర్చించారు . ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్, జిఎం స్టోర్స్ బి. చిన్న బస్విరెడ్డి, ఏరియా ఇంజనీర్ ఎ రఘురామిరెడ్డి, ఏజిఎం పర్సనల్ సామ్యుల్ సుధాకర్, జేవీఆర్ , కిష్టారం ఓసీ పీఓలు ఎస్. వెంకటాచారి, ఎంవి. నర్సింహారావు, ప్రాజెక్టు ఇంజనీర్ లక్ష్మణమూర్తి, డిజిఎం యాహాన్, డిజిఎం ఫారెస్టు హరినారాయణ,, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ డి. రమణారెడ్డి, ఎస్ఇ సివిల్ మదీనాపాషా, ఎస్టేట్ ఆఫీసర్ థావుర్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు మంజూరు పట్ల ఎస్ఎస్ పాలెంలో సంబరాలు
### సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పూలాభిషేకం

*సత్తుపల్లి, మే 26, ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గంలో పలు గ్రామాలలో రహదారుల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిత్ర పటాలకు సదాశివుని పాలెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పూలాభిషేకం చేశారు. సత్తుపల్లి నుంచి వెంకటాపురం రోడ్డు వయా సిద్దారం, సధాశివుని పాలెం గ్రామాల రోడ్డుకు రూ. 27 కోట్లతో డబుల్ రోడ్డు మంజూరు చేయడమే కాకుండా సదాశివుని పాలెంలో రూ. 1 కోటి తో సీసీ రోడ్డు, రూ. 25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు నిధులు మంజూరు చేసిన సందర్భంగా గ్రామంలో సర్పంచ్ , ఉప సర్పంచ్ తుమ్మూరు సరస్వతి దామోదర్‌రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, గ్రామశాఖ అధ్యక్షులు మందపాటి సూర్యప్రకాశ్‌రడ్డిల ఆధ్వర్యంలో కేసీఆర్, మంత్రి ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిత్ర పటాలకు పూలాబిషేకం



చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెనుకొండ వెంకట రామయ్య, కొర్స కృష్ణ, డా. గోపాల్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సాంబశివరెడ్డి, భద్రం, కోటబర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 1వ తేదీనే జాబ్ క్యాలెండర్ విడుదల

*పెనుబల్లి రూరల్, మే 26, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ జోడో యాత్రలో భాగంగా మాజీ మంత్రి, టిపిసిసి ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే జూన్ 1వ తారీఖునే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి సెప్టెంబర్‌లో నియామకం చేపడతామని అన్నారు. జోడో యాత్రలో భాగంగా శుక్రవారం మండలంలోని మర్లకుంట, కెఎం బంజర గ్రామాలలో ఇంటింటికీ తిరిగుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై రాహుల్ సందేశ పత్రాన్ని వివరిస్తూ చార్జ్ షీట్‌ను ఇంటింటికి అందజేయడం జరిగింది. అనంతరం టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని మాట్లాడుతూ ఏక కాలంలో రూ. 2 లక్షలు రుణ మాఫీ చేస్తామని, నిరద్యోగులకు సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, నిరుద్యోగులకు నెలకు 4 వేల నిరుద్యోగులకు భృతి కల్పిస్తామని, విద్యా, ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు యూత్ కమిషన్‌ను ఏర్పాటు చేసి రూ. 10 లక్షలు వడ్డీ లేని రుణాలు అందజేస్తామని, ప్రత్యేక చట్టంతో టిఎస్‌పిఎస్‌ని ప్రక్షాళన చేసి యుపిఎస్‌పి తరహాలో పునరుద్దరణ చేస్తామని, 18 ఏళ్ల పైబడిన బాలికలకు ఎలక్ట్రిక్ స్కూటర్‌లు ఇస్తామని, ప్రతి జిల్లాలో అన్ని వసతులతో కూడిన క్రీడా విశ్వ విద్యాలయాలు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేస్తామని, మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ బ్యాక్ లాగ్‌పోస్టులను భర్తీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెలికాని రాజబాబు, బైరెడ్డి మనోహర్‌రెడ్డి, వడ్లమూడి కృష్ణయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మనోహర్ నాయుడు, చింతల దేవేందర్ బాబు, నున్నా సురేష్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రామేష్, బొర్రా రవి, వేమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో టీఎన్‌జీవో సభ్యత్వ నమోదు



*కల్లూరు, మే 26, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కల్లూరు యూనిట్ కార్యదర్శి పాల్, జాయింట్ కార్యదర్శి చార్లెస్ ఐకెపి కార్యాలయంలో ఏపిఎం, సీసీలు, ఎన్ఎస్‌పి, వ్యవసాయ శాఖ తదితర శాఖల ఉద్యోగులు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీటీ రోడ్డుకు నిధులు
## మంజూరు పట్ల గ్రామస్థుల హర్షం



*కల్లూరు, మే 26, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామానికి చెందిన ప్రజలు చిన్న కోరుకోండి టూ ఆర్లపాడు బీటీ రోడ్డుకు రూ. 4.70 కోట్లతో నిధులు మంజూరు చేయటం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య దృష్టికి తీసుకెళ్ళగా మంజూరు చేశారని ఆయనకు మేమంతా అండగా ఉంటామని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నామా రాధమ్మ, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వర్లు, గ్రామ ప్రముఖులు నామ వెంకటేశ్వర్లు, ఎంపిటిసి మార్తమ్మ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా లాలయ్య

**కామేపల్లి, మే 26 ప్రభాతవార్త:**
గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా కొమరం లాలయ్య, ప్రధాన కార్యదర్శిగా భూక్యా హరిసింగ్ రాథోడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దారావత్ రాజు, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కొక్కెర రమేష్‌లు ఎన్నికైయ్యారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం సర్వసభ్య సమావేశంలో సంఘ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఉపాధ్యక్షులుగా భూక్యా వాసు, ఇలబోయిన వీరయ్య, బాదావత్ శంకర్, దారావత్ నాగేశ్వరరావు, మాలోత్ ప్రతాఫ్‌సింగ్, కార్యదర్శులుగా వజ్జ సురేందర్, బాదావత్ శోభన్, బైరు సురేందర్‌రెడ్డి, బానోతు కిషన్ నాయక్, బి.పూల్‌సింగ్, ట్రెజరర్‌గా పాసికంటి వేణుగోపాల్‌లు ఎన్నికైయ్యారు. ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ముక్తి నాగేశ్వరరావు, బానోతు హనుమ, చింత రామనర్సయ్య, మాలోతు సోమ్లా, గుగులోత్ లాలు, కార్యవర్గ సభ్యులుగా బానోత్ హరికిషన్, గంగావత్ శ్రీనివాస్, దారావత్ లక్ష్మణ్, బానోత్ శ్యామ్‌సింగ్, భూక్యా కృష్ణ, మహిళా కన్వీనర్‌గా జాటోత్ భగవతి, మహిళా ప్రతినిధులుగా పట్టం భద్రమ్మ, విరటి అమలారెడ్డి, పూణెం రాజ్యలక్ష్మీ, భూక్యా శాంతిలు ఎన్నికైయ్యారు. సంఘ అభివృద్ధికి, సభ్యుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు లాలయ్య, ప్రధాన కార్యదర్శి హరిసింగ్ రాథోడ్ సమావేశంలో చేసిన తీర్మానాలను వెల్లడించారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ ప్రాథమిక పాఠశాలల్లోని అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. జీవోఎంఎస్ నెం. 56ప్రకారం కనీసం 4 ఎస్‌జీటీలను కేటాయించాలని, కానీ కన్వర్టెడ్ పాఠశాలలు స్థాపించి 10సంవత్సరాలుగా దాటినా గాని 1,2 జిల్లాలు మినహా రాష్ట్రంలో ఏ ఒక్క జిల్లాలోని పాఠశాలలో కేటాయించలేదన్నారు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని విద్య సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు బదిలీలు





జరపాలని, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ, వసతి గృహములలోని పెండింగ్ డైట్ ఆర్థిక బిల్లులను ప్రభుత్వం చొరవ తీసుకుని పాస్ చేయించి ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని ఆశ్రమ పాఠశాలలో కంప్యూటరత్ ఫ్యాకల్టీలను నియమించాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులకు సంబంధం లేకుండా పూర్తి స్థాయిలో వార్డెన్‌లను నియమించాలని, ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న బదిలీలు కాకపోయినా డిప్యూటీషన్లు చేయాలని తీర్మానించిన్నట్లు వారు తెలిపారు.

# సంక్షేమ పథకాల పితామహుడు కెసిఆర్

## మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి

## పేదింటి ఆడబిడ్డలకు కొండంత అండ

**కోదాడ రూరల్, మే 26 ప్రభాతవార్త**
మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం అనంతగిరి, కోదాడ మండలం, కోదాడ పట్టణానికి చెందిన 312 మంది లబ్ధిదారులకు రూ. 3,12,36,192 విలువ గల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అర్హులైన లబ్ధిదారులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సంక్షేమ పథకాల పితా మహుడు అని ఆయన కొనియాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసానిస్తున్నాయన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కెసిఆర్ ముఖ్య లక్ష్య మన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా నిలిచారన్నారు. పేదల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, దీనిలో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాలతో రాష్ట్ర వ్యాప్తంగా వేల కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు అమలులోకి వచ్చిన తరువాత బాల్యవివాహాల సంఖ్య పూర్తిగా తగ్గిపోయిందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి



ద్వారా వివిధ కారణాల చేత ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 72 మంది లబ్ధిదారులకు రూ.16,07,000 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. సీఎం కెసిఆర్ ఆపద్బాంధవుడు అన్నారు. అనంతరం లబ్ధిదారులందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు చింతా కవిత రాధారెడ్డి, చుండూరు వెంకటేశ్వర్లు, జడ్పీటీసి మందలపు శేషు కృష్ణకుమారి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపును పారదర్శకంగా జరపాలి

**కోదాడ రూరల్, మే 26 ప్రభాతవార్త**
సూర్యాపేట జిల్లా మోతె మండలం అప్పన్నగూడెంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులకు పారదర్శకంగా కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అప్పన్నగూడెంలో 40 బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించిన ప్రభుత్వం ఇంకా లబ్ధిదారులకు కేటాయించలేదని ఆమె తెలిపారు. ఈ నెల 24వ తేదీ రాత్రి అధికార పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్, ఎంపిటిసిలు 40 మంది నుండి రూ. 10 వేల చొప్పున వసూలు చేసి ఇళ్లను ఆక్రమించుకోవాలని సూచించారని ఆమె తెలిపారు. ఈ 40 మందిలో చాలా వరకు అనర్హులు ఉన్నారని, సర్పంచ్, ఎంపిటిసిలు తమ బంధువులకు ఇచ్చారని ఆమె ఆరోపించారు. ఇదే విషయంపై గ్రామంలో ఇళ్లు రాని వారు ఎంపిటిసిని ప్రశ్నించగా అతడు మహిళలపై దాడి చేశారని తెలిపారు. దాడికి గురైన వారు ఈ విషయాలన్నీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన చర్యలు తీసుకోకుండా కలెక్టర్‌ను కలవాలని సూచించారని ఈ విషయంలో



భాదితులపై దాడి జరిగినా ఎమ్మెల్యే స్పందించకపోవడం దారుణమన్నారు. భాదితులపై దాడి చేసిన వారిపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపును పారదర్శకంగా జరపాలని ఆమె డిమాండ్ చేశారు. లేని పక్షంలో భాదితులకు న్యాయం జరిగే వరకు వారి పక్షాన తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయండి

**కామేపల్లి, మే 26, ప్రభాతవార్త :**
కామేపల్లిలో శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షులు జర్పల రామారావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అధికార ప్రతినిరధి ఏనుగు రాకేష్ రెడ్డి మాట్లాడుతూ శనివారం ఖమ్మం నగరంలో నిర్వహిస్తున్న నిరుద్యోగ మార్చ్‌కు నిరుద్యోగులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని, సిట్టింగ్ జడ్జి చే విచారణ చేయించాలిన డిమాండ్ చేశారు. ఈ సమావే శంలో భూక్యా శ్రీనునాయక్, భాగం రంగారావు, బాలగాని గోపి, పోలూరి రామచంద్రయ్య, గుగులోత్ రాంచందునాయక్ పాల్గొన్నారు.

## సీపీఐ నాయకులు వాంకుడోత్ రాములు మృతి

కామేపల్లి, మే 26, ప్రభాతవార్త ః
కామేపల్లి మాజీ ఉపసర్పంచ్ సీపీఐ సీనియర్ నాయకులు వాంకుడోత్ రాములు శుక్రవారం మృతి చెందారు. రాములు మరరణవార్తను తెలుసుకున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి పపూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాములు మృతి ఈ ప్రాంతానికి తీరనిలోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపూరి లతాదేవి, మండల పార్టీ కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, కన్నమాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## గృహలక్ష్మి పథకం క్రింద రూ.5లక్షలు మంజూర్ చేయాలి



**నేలకొండపల్లి, మే 26 ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న గృహలక్ష్మి పథకం క్రింద రూ.5లక్షలు మంజూర్ చేయాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. నిరుపేదలు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించుకోవడానికి పెరిగిన సిమెంట్, స్టీల్ ఇతర వస్తువుల ధరల పెరుగుదలకు అనుగుణంగా గృహలక్ష్మి పథకం క్రింద ఐదు లక్షలు మంజూర్ చేయాలని ఆయన చెప్పారు. శుక్రవారం చెరువుమాధారం గ్రామం నందు ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో గ్రామానికి చెందిన మల్లెల సావిత్రమ్మ, ఎర్ర వెంకటలక్ష్మి, మల్లెల వెంకటాచారీ, నేర్నగంటి ఈశ్వరమ్మ, నందిగామ సుగుణ వంటి ఇల్లు లేని నిరుపేదలు తమ సమస్యలు తెలిపారని ఆయన చెప్పారు. పేదలు సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం గృహలక్ష్మి పథకం, విధి, విధానాలు ప్రకటించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు మంజూర్ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు యరదేశి నర్సింహరావు, బీరెడ్డి యాకయ్య, పాలకుర్తి స్వామి, నూకతోటిలక్ష్మయ్య, తిరపయ్య పాల్గొన్నారు.

## పాలేరు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరబోతుంది

### యువజన నాయకులు రాంరెడ్డి చరణ్‌రెడ్డి



**ఖమ్మం (రూరల్), మే 14, ప్రభాతవార్త :**
పాలేరు నియోజకవర్గంలో శుక్రవారం ఖమ్మం రూరల్ మండల పరిధిలోని కాబిరాజుగూడెంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి పర్యటించారు. తొలితగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా దిమ్మెకు భూమి పూజ చేశారు. గ్రామంలో ప్రజలతో మమేకమై వారి మన్ననలను అడిగి తెలుసుకున్నారు. వారి పరిస్థితి అధ్యయనం. అనం తరంమాట్లాడుతూ నేడు ప్రజలు పరిపాలనపై అసూయ పెంచుకోవ డం కారణం టీఆర్ఎస్ పార్టీ అని గుర్తు చేశారు. ప్రజలకు మేలు జరుగకుంటూ నిత్యం కన్నీళ్ళు చూడాల్సిన పరిస్థితి ఏర్పడించదని తెలి పారు. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నంతకాలం మనం ఏమి చేయలేమని టీఆర్ఎస్ గద్దె దింపేడే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనికుల పని చేయాలని కోరారు. పాలేరు గడ్డపై రానున్న రోజుల్లో కాంగ్రెస్ జెండా ఎగర పోతుం దని కితాభిచ్చారు. గతంలో రామ్‌రెడ్డి వెంకన్న పరిపాలన ఏలా కొనసా గిందో మళ్ళీ ఆ బాటలో ప్రయాణం చేస్తూ ముందకు సాగుతామ న్నారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం :

**కామేపల్లి, మే 26, ప్రభాతవార్త :**
బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని ఎయిడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సోషల్ మొబలైజర్ జర్పుల రవీందర్, రాకేష్ అన్నారు. జోగ్గూడెం గ్రామంలో శుక్రవారం కైలాస్ సత్యర్థి చిల్డ్రన్ ఫౌండేషన్ ఎయిడ్స్ సంస్థ ఆద్వర్యంలో బాల్య వివాహాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. బాల్య వివాహాలు నివారించాలని కోరారు. బాల్య వివాహాలను ఎవ్వరు కూడా చేయవద్దని అన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పం

**ఇడ్ల పట్టాల పంపిణీ అనంతరం కేసీఆర్‌ని కలిపే బాధ్యత మాదే**

**ఏ సమస్య వచ్చినా జర్నలిస్టులకు అండగా ఉంటా**

**టియుడబ్ల్యూజే అభినందన సభలో ఎంపి వద్దిరాజు రవిచంద్ర**

**ఖమ్మం, మే 26, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో సుమారు 14 వేల మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని ముఖ్య మంత్రి కేసీఆర్ సంకల్పమని ఖమ్మం రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. రాజ్య సభ సభ్యునిగా ఏడాది పూర్తి చేసుకున్న సందరనంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపి వద్దిరాజు రవిచంద్ర నివాసం వద్ద ఏర్పాటు చేసిన జర్నలిస్టుల ఆత్మీయ అభినందన సభలో ఎంపి వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఖమ్మంలో జనవరి 18న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ బహిరంగ సభ ఒక ప్రభంజనం అని ఆ సభల ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జర్నలిస్టులకుఉ వరాలు కురిపిస్తూ ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నట్లు ప్రకటించడం, వాటికి సంబంధించిన విధి విధానాలు అమలు జరుగుతున్నాయన్నారు. త్వరలోనే ఖమ్మంలో



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ జరుగుతుందని తెలిపారు. జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి ఖమ్మం జర్నలిస్టులందరినీ హైదరాబాదు తీసుకెళ్లి మాట్లాడించి కృతజ్ఞతలు తెలియజేసే బాధ్యత తాము తీసుకుంటున్నట్లు తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించే అంశంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎంపి జోగినపల్లి సంతోష్ కుమార్‌లను కలిసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారమై వారి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు.సీఎం కేసీఆర్ మాట ఇచ్చారంటే అవి పరిష్కారమవుతాయన్నారు. జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా ఎల్ల వేళలా అండగా ఉంటానని, జర్నలిస్టులు లేనిదే ఒక రాజకీయ నాయకుడిగా ఎ దిగే పరిస్థితిలేదని, నేను ఈ స్థాయికి రావడానికి కారణం సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు జర్నలిస్టుల సహాకారమే నని అన్నారు. అనంతరం టియుడబ ్ల్యూజే (టిజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినా రాయణ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఏ సమ స్య వచ్చినా నేనున్నానని ఎంపి వద్దిరాజు రవి చంద్ర ముందుకు వచ్చి అనేక సందర్భాల్లో జర్న లిస్టులను ఆదుకున్న మనసున్న మారాజు అని కొనియాడారు. కరోనా విపత్కర పరిస్థితులలో సైతం జర్నలిస్టులందరికీ నెలకు సరిపడా నిత్యవసర సరుకులు అందజేసి ఆర్థికంగా సాయం చేశారని అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎంపి వద్దిరాజు రవిచంద్రను పూలమాలలు వేసి ఘనంగా శాలువాతో సత్కరి ంచారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు టియు డబ్ల్యూజే (టిజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ప్రశాంత్‌రెడ్డి, టిఎస్. చక్రవర్తి, టెంజూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి. రామకృష్ణ, శెట్టి రజనీకాంత్, వనం నాగయ్య, విజేత, రాజేంద్ర ప్రసాద్, టెంజూ జిల్లా సహాయ కార్యదర్శి జానీ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుద్దేటి రామేష్‌బాబు, కొరకొప్పుల రాంబాబు, నగర అద్యక్ష ప్రధాన కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, వీడియో జర్నలిసున అధ్యక్షులు నాగరాజు, ఫోటో జర్నలిస్టు అక్రిడేషన్ కమిటీ సభ్యులు సాక్షి రాజు, నగర ప్రధాన కార్యదర్శి అమరవపు కోటేశ్వరరావు, మహిళా ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, రోజ్, భారతి, సంతోష్, ముత్యాల కోటేశ్వరరావు, బి. కుమార్; మోహన్, కృష్ణారావు, ఖాశీం, అంతోటి శ్రీనివాస్, వేణు, యాదగిరి, వేల్పుల నాగేశ్వరరావు, పురుషోత్తం, సంపత్, ఉపేందర్, అర్కే, శ్రీనివాస్, జీవన్‌రెడ్డి,

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని భద్రపర్చేందుకు జిల్లాలో ప్రత్యేక గోదాములు సిద్ధం

**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం, మే 26 – ప్రభాతవార్త:**



ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని భద్రపర్చేందుకు జిల్లాలోని భద్రాచలం, పాల్వంచ, టేకులపల్లి, దమ్మపేట మండలాల్లో ప్రత్యేక గోదాములు సిద్ధం చేసినట్లు కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. ధాన్యం కొనుగోలు, దిగుమతి తదితర అంశాలపై ఆయన శుక్రవారం ఒక ప్రకటన జారీ చశారు. అకాల వర్షాలకు ధాననయం తడవకుండా భద్రపర్చేందుకు నాలుగు తాత్కాలిక గోదాములను సిద్ధం చేశామని, అకాల వర్షాల వల్ల కొన్ని సమస్యలు వస్తున్నాయని, రానున్న నాలుగైదు రోజుల్లో ఈ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. రైతులు ఎవరూ అధైర్యపడొద్దని, రాబోవు వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూరినత చేస్తామని అన్నారు. కాటా వేసిన తదుపరి సీఎంఆర్ మిల్లుల వద్ద డౌన్‌లోడ్ చేయడంలో ఎండ తీవ్రత వల్ల హమాలీలు వడదెబ్బలకు గురై సకాలంలో దిగుమతి చేయలేకపోతున్నారని, అందువల్ల జాప్యం జరుగుతోందని, రానున్న రెండు, మూడు రోజుల్లో దిగుమతి సమస్య పరిష్కారం అవుతుందన్నారు.

## మంత్రి అజయ్‌కు, సీఎం కేసీఆర్‌కు, అధికారులకు కృతజ్ఞతలు

**-టీయూడబ్ల్యూజే ఐజేయు ఖమ్మం**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :**

ఖమ్మం జర్నలిస్టుల 20 ఏళ్ల కలను సహకారం చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులకు టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు యూనియన్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపింది. ఇళ్ల స్థలాల కోసం కృషి చేసిన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జర్నలిస్టుల పట్ల ఉన్న అభిమానం ఆత్మీయుతను చాటుకున్నారని, తమ యూనియన్‌తో ఎంతో అనుబంధంగా ఉంటారని, యూనియన్ చేసిన ఎన్నో పోరాటాల ఫలితంగా తమకు ఇచ్చిన మాటను మంత్రి పువ్వాడ నిలబెట్టుకున్నారని యూనియన్ రాష్ట్ర ఉపాధ్యకులు కే.రామనారాయణ, జిల్లా యూనిమయన్ అధ్యక, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, ఖమ్మం నగర అధ్యక కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మనుసున్న మహారాజుగా, జర్నలిస్టుల పకపాతిగా నిరూపించుకున్నారని పేర్కొన్నారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కి జర్నలిస్ట్ యూనియన్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేగా ఆనాడు జర్నలిస్టులకు ఇచ్చిన మాటకు కట్టుబడి, మంత్రిగా నేడు మనసుపెట్టి, మాట నిలబెట్టుకుని జర్నలిస్టుల 20 ఏళ్ల నాటి కలను నెరవేరుస్తున్న మంత్రి పువ్వాడ అజయ్ చరితార్థులుగా అభివర్ణించారు. తెలంగాణ ఉద్యమ నేత సీఎం కేసీఆర్‌ను ఒప్పించి, ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ జాతీయ పార్టీ ఆవిర్భావ తొలి సభలో ఖమ్మం నూతన కలెక్టరేట్ భవన ప్రారంభం సందర్భంలో నలుగురు సీఎంల సమక, ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ జాతీయ పార్టీ ఆవిర్భావ తొలి సభలో ఖమ్మం నూతన కలెక్టరేట్ భవన ప్రారంభం సందర్భంలో నలుగురు సీఎంల సమక్షంలో ప్రకటించేట్లు చేశారని అన్నారు. ఖమ్మంలో పైలు కదిలిం, హైదరాబాద్‌లో ఆమోదింపజేసి, క్యాబినెట్‌లో 23 ఎకరాల స్థలాన్ని కేటాయింపజేసి జీవో రూపంలో కార్యాచరణ చేసి కేసీఆర్ ఖమ్మం జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి స్థలం కేటాయింప చేసిన మంత్రి అజయ్‌కి ఖమ్మం జర్నలిస్టులు ఎంతో రుణపడి ఉంటారని తెలిపారు. ఒకేసారి వందలాది మంది జర్నలిస్టు కుటుంబాలకు భరోసా కలిగిం, వెలుగులు నింపిన మంత్రి పువ్వాడ అజయ్‌కి, వారికి ఆ అవకాశం కలిగించిన సీఎం కేసీఆర్‌కు, సహకరించిన మంత్రి హరీష్‌రావుకి, ఇతర ప్రజాప్రతినిధులకు, సెక్రటేరియట్, సిసిఎల్‌ఏ, ఇరిగేషన్ అధికారులకు, ఖమ్మం జిల్లా రెవెన్యూ అధికారులకు టీయూడబ్ల్యూజే(ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ మనపస్ఫూర్తిగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతుందని అన్నారు.

## ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

**-అందరూ దశాబ్ది ఉత్సవాల్లో భాగస్వాములు కావాలి**

**- ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 26ః**

ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టాలని, అన్ని గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి పరిసరాలను పరిశుభ్రం చేయాలని, ప్రజా సమస్యల పట్ల అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాట్లు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యలపై అధికారులను పశ్నించి సమస్య పరిష్కారం అయ్యేలా పనిచేయాలన్నారు. మంచిగా పనిచేసే అధికారులను మెచ్చుకోవాలన్నారు. పశువుల కోసం ప్రత్యేకంగా క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. అందరూ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగస్వాములు కాలన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున పోడు పట్టాలు త్వరలోనే రానున్నాయమని,రైతు బంధు కూడా అందుతుందన్నారు. వచ్చే నెల 2నుంచి 21 వరకు జరిగే దశాబ్ధి ఉత్సవాల్లో పదేళ్ల ప్రగతి ప్రతి గ్రామంలో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో



మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీడీవో చంద్రమౌళి,తహసీల్దార్ కె. నాగరాజు, ఎంపీవో పి. వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కేవీ రావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
కొణిజర్ల,
కూసుమంచి, ఏన్కూర్
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364